www.asthram.com

సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

శుక్రవారం 19 సెప్టెంబర్ 2025

సంగారెడ్డి సంచిక :23 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## పెట్రోలియం రిజర్వుల్లోకి ఎంఇఐఎల్ ప్రవేశం

మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) కొత్తగా వ్యూహాత్మక పెట్రోలియం రిజర్వు (ఎస్‌పిఆర్)లోకి ప్రవేశించింది. ప్రయివేటు రంగంలోని ఓ కంపెనీ ఈ రంగంలో ప్రవేశించడం, భారీగా పెట్టుబడులు పెట్టడం ఇదే తొలిసారి అని తెలుస్తోంది. కర్నాటకలోని పాదుర్‌లో రూ.5,700 కోట్ల వ్యయంతో ఎస్‌పిఆర్ యూనిట్‌ను నిర్మించనున్నట్లు వెల్లడించింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా 2.5 మిలియన్ మెట్రిక్ టన్నుల ఎస్‌పిఆర్‌ను నిర్మించాలని నిర్దేశించుకుంది. ఇది భారతదేశం అత్యవసర ముడి చమురు నిల్వలకు గణనీయంగా దోహదపడుతుందని ఆ వర్గాలు భావిస్తున్నాయి. దేశంలో ప్రస్తుతం విశాఖపట్నం, మంగళూరు, పదూర్‌లో ఎస్‌పిఆర్‌లు ఉన్నాయి.

# బతుకమ్మ, దసరాకు ప్రత్యేక బస్సులు

## ఏడువేల పైచిలుకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు

- సద్దుల బతుకమ్మ ఈ నెల 30న, దసరా అక్టోబర్ 2న ఉన్నందున.. ఈ నెల 27 నుంచే సొంతూళ్లకు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం
- బతుకమ్మ, దసరా పండుగల దృష్ట్యా ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడానికి సంస్థ సంసిద్ధంగా ఉంది.
- గత దసరా కంటే ఈ సారి అదనంగా 617 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశాం
- రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక క్యాంప్‌లను ఏర్పాటు చేసి ప్రయాణికులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నాం.



హైదరాబాద్

బతుకమ్మ, దసరా సందర్భంగా టీజీఎస్‌ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఏడువేల పైచిలుకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసిందని సంస్థ ఎండీ సజ్జనార్ తెలిపారు. ఈ పండుగలకు రాష్ట్రవ్యాప్తంగా 7754 స్పెషల్ బస్సులను నడిపేందుకు సిద్ధం కాగా.. అందులో 377 స్పెషల్ సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 20 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రత్యేక బస్సు సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. సద్దుల బతుకమ్మ ఈ నెల 30న, దసరా అక్టోబర్ 2న ఉన్నందున.. ఈ నెల 27 నుంచే సొంతూళ్లకు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా - మిగతా3లో



## అఫ్గాన్ ఉగ్రస్థావరంగా మారకూడదు

- "భారత్-అఫ్గాన్ మధ్య సాంస్కృతిక బంధం ఉంది
- ఘర్షణలతో దెబ్బతిన్న దేశంలో శాంతి, స్థిరత్వానికి కృషి చేసే విషయంలో భారత ప్రభుత్వం ఆసక్తిగా ఉంది
- ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ వెల్లడి

## హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవాలి

- "హైదరాబాద్ అంటే కేవలం జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ మాత్రమే కాదు..
- నిజమైన హైదరాబాద్ బస్తీల్లో ఉంది
- నగరంలో చిన్నపాటి వర్షం కురిసినా రహదారులు జలమయమై ఇబ్బందులు ఎదురవుతున్నాయి.



హైదరాబాద్:

నగరంలో నిధుల కొరత ఉన్నప్పటికీ.. లభ్యమవుతున్న నిధులను సమర్థవంతంగా వినియోగించి అభివృద్ధి చేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సూచించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ, కేంద్ర సహాయ పథకాలు, ప్రాజెక్టుల అమలు స్థితిపై గురువారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. "హైదరాబాద్ అంటే కేవలం జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ మాత్రమే కాదు.. నిజమైన హైదరాబాద్ బస్తీల్లో ఉంది. నగరంలో చిన్నపాటి వర్షం కురిసినా రహదారులు జలమయమై ఇబ్బందులు ఎదురవుతున్నాయి. - మిగతా3లో

## 30 రకాల్లో 11 వస్తువుల రేట్లలో భారీ తగ్గుదల

- పాలు, ప్రాసెస్ చేసిన ఆహారం వంటి నిత్యావసరాలతో పాటు వాహనాలు, బ్యూటీ సేవలు చౌకగా మారే అవకాశం
- ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ రేటింగ్స్ గురువారం విడుదల చేసిన ఒక నివేదికలో వెల్లడి





## నేపాల్‌లో శాంతి స్థాపనకు అండగా ఉంటాం

- సుశీలా కార్కికి మోదీ హామీ.. ఆ దేశంలో శాంతి స్థాపనకు భారత్ అండగా ఉంటుంది
- సుశీలా కార్కితో అద్భుతమైన సంభాషణ జరిగింది
- నిరసనల్లో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాపం
- శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు ఆమె చేసే ప్రయత్నాలకు భారత మద్దతును పునరుద్ఘాటించినట్లు మోదీ వెల్లడి



## విపక్షాలకు అవకాశమిస్తే.. చొరబాటుదారులతో బిహార్ నిండిపోతుంది

- కేంద్ర మంత్రి అమిత్ షా
- భాజపా అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను తొలగిస్తుందని గతంలో ఇదే తరహా దుష్ప్రచారం చేసింది
- బంగ్లాదేశీ చొరబాటుదారులను రక్షించడమే లక్ష్యంగా రాష్ట్రంలో ఇటీవల రాహుల్ గాంధీ యాత్ర నిర్వహించారు



## రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నిరాధారం.. అవాస్తవం

- రాహుల్ ఆరోపణలపై ఈసీ రియాక్షన్.. పటాకులే పేలాయంటూ సెటైర్లు
- సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వకుండా ఏ ఒక్కరి ఓటునూ తొలగించడం లేదు
- "ఎన్నికల నిర్వహణ కోసం ఈసీ నిష్పక్షపాతంగా పనిచేస్తోంది.

# ఎడ్యుకేషన్, టెక్నాలజీ రంగాల్లో సహకారం

- బ్రిటిష్ హైకమిషనర్‌తో సీఎం రేవంత్ భేటీ... చర్చించిన అంశాలివే
- యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్ కో-ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు ఇచ్చేందుకు లిండీ కామెరాన్ అంగీకారం
- యూకే యూనివర్సిటీలలో చదువుకునే తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి అక్కడి యూనివర్సిటీలు ఆపరేట్ చేసేలా చూడాలి
- తెలంగాణలో తీసుకురాబోతున్న కొత్త ఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్ట్‌ను కూడా బ్రిటీష్ హైకమిషనర్‌కు వివరించిన సీఎం రేవంత్



హైదరాబాద్

భారత బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం జూబ్లీహిల్స్ నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్ కో-ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు ఇచ్చేందుకు లిండీ కామెరాన్ అంగీకరించారు. ఎడ్యుకేషన్, టెక్నాలజీ సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రికి బ్రిటిష్ హైకమిషనర్ వివరించారు. యూకే యూనివర్సిటీలలో చదువుకునే తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి - మిగతా3లో



## దమ్ముంటే జూబ్లీహిల్స్‌లో గెలిచి చూపించు

- కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి సవాల్...
- బీఆర్ఎస్ నాయకులకు ప్రజలు రెండు పర్యాయాలు బుద్ధి చెప్పారు
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రజలు బుద్ధి చెప్తారు
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేటీఆర్ మీద బచ్చా గాడిని పెట్టి గెలిపిస్తాం

ఖమ్మం

నేటి పేదోడి ప్రభుత్వం సంక్షేమ పథకాలు తెస్తుంటే.. కొంతమంది విషం కక్కుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. పాముకు కోరల్లో విషం ఉంటే, కొందరి నాయకులకు ఒళ్ళంతా విషం ఉంటుందని విమర్శించారు. ఎదులాపురం మున్సిపాలిటీ వరంగల్ - మిగతా3లో



## 100 శాతం ఆధారాలున్నాయ్

- ఓట్ల దొంగలకు రక్షగా.. సీఈసీపై రాహుల్ సంచలన ఆరోపణలు
- ఓట్ల చోరీ గురించి ఈసీ నుంచి మాకు సమాచారం వస్తోంది. చాలా చోట్ల మైనారిటీలు, ఆదివాసీల ఓట్లను తొలగిస్తున్నారు
- సాఫ్ట్‌వేర్‌ను వాడి.. ఓటర్ ఐడీలను తొలగిస్తున్నారు: రాహుల్ గాంధీ ఆరోపణలు
- "ఈ ఓట్ల తొలగింపు అంతా వ్యక్తులతో గాకుండా సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి చేస్తున్నారు

# పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత

**సామాన్యుడి అస్త్రం జనగామ :** స్వచ్ భారత్ కార్యక్రమం లో బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ జనగామ జిల్లా కేంద్రం లో గల ఏరియా ప్రభుత్వ హాస్పటల్ లో స్వచ్ భారత్ కార్యక్రమం లో భాగంగా పరిసర ప్రాంతాలను బిజెపి జిల్లా కమిటీ ఆధ్వర్యం లో శుభ్రం చేయడం జరిగింది కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ మాట్లాడుతూ దేశ ప్రధానిగా మోడీ బాధ్యత తీసుకున్న తర్వాత స్వచ్ భారత్ కార్యక్రమం తీసుకువచ్చారు అన్నారు స్వచ్ భారత్ మిషన్ ద్వారా అనేక కార్యక్రమాల ద్వారా ఎంతో మంది మహిళా ఆత్మగౌరం కోసం మరుగుదోడ్లు అందించారు అన్నారు అందులో భాగంగా మన పరిసరాల ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవడం లో భాగంగా మనం కొంత సమయం కేటాయించాలి అన్నారు సేవా పక్షం లో భాగంగా బిజెపి నాయకులు వారి వారి మండల పరిధిలో ఈ కార్యక్రమం చేస్తున్నారు అని తెలియచేసారు అదే విధంగా ప్రభుత్వ యంత్రాంగం కూడా ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ప్రతి రోజు పట్టణ లో గ్రామాలలో దోమల మందు కొట్టించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు ఒకవేళ ప్రభుత్వం ఇలాగే ప్రజా ఆరోగ్యం గాలికి వదిలేసి వారి పదవులు



కాపాడుకునే ప్రయత్నం చేస్తే పోరాటానికి సిద్ధంగా ఉన్నాం అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు దేవరాయ ఎల్లయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి పట్టణ అధ్యక్షులు బొమ్మకంటి అనిల్ జిల్లా కార్యదర్శి రవి రాజా, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్దోజు జగదీష్, హరీష్, రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ ఆదిని అవమానపరిచిన జిల్లా కలెక్టర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి .....

### బీసీ సంఘాల డిమాండ్

**సామాన్యుడి అస్త్రం రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవం లో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ప్రోటోకాల్ పాటించకుండా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను అవమానపరిచి అగౌరపరచినందున అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం, బీసీ కుల సంఘాలుమరియు దళిత సంఘాలు గురువారం రోజున డిమాండ్ చేశాయి, కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఫిర్యాదు చేసిన అనంతరం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు, బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు గడ్డం నరసయ్య, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్పా దేవయ్య, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము, పద్మశాల సంఘం పట్టణ అధ్యక్షుడు గోలి వెంకటరమణ, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తెర దేవదాసు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు రాగుల రాములు, ఎస్సీ ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షుడు కంసాల మల్లేశం , బీసీ సేన జిల్లా అధ్యక్షుడు బట్టు ప్రవీణ్, బీసీ సంఘం పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్ లు గురువారం రోజున అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలియజేసి మాట్లాడుతూ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే బీసీ బిడ్డ ఆది శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేస్తున్న క్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్



కుమార్ జా ఫోటోకాల్ పాటించకుండా మధ్యలోనే వచ్చి తన కారు సైరన్ సౌండ్ మోగించి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారిని మరియు ప్రజా పాలన దినోత్సవాన్ని అగౌరపరిచి అవమానించారన్నారు, ఉద్దేశపూర్వకంగా ఒక బీసీ బిడ్డ ఆయన ఆది శ్రీనివాసును ప్రోటోకాల్ పాటించకుండా అవమానపరిచిన కలెక్టర్ సందీప్ కుమార్ జా ఆది శ్రీనివాస్ కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు , చట్టరీత్యా చర్య తీసుకోవాలని ఎస్పీ గారికి ఫిర్యాదు చేసినామన్నారు పై అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారన్నారు, ఆది శ్రీనివాస్ పై జరిగిన అవమానం యావత్తు బీసీ లకు జరిగిన అవమానంగా మేము భావిస్తున్నామన్నారు, చర్యలు తీసుకోకపోతే నిరసన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో పర్ష హన్మాండ్లు,గడ్డం నరసయ్య, కత్తెర దేవదాసు , బొప్ప దేవయ్య , చొక్కాల రాము, గోలి వెంకటరమణ, రాగుల రాములు ,పంబాల దేవరాజు,రాగుల జగన్ ,బట్టు ప్రవీణ్ ,తడక కమలాకర్, కంచర్ల రాజు , రవీందర్, మల్లేశం ,ఇల్లంతకుంట తిరుపతి, నల్ల శ్రీకాంత్, సామల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా లభించే గుండెపోటు ఇంజెక్షన్

### ఇంజెక్షన్ తో కొత్తపేట లో నిలిచిన ఒక ప్రాణం
### సకాలంలో స్పందిన వైద్యులు

**సామాన్యుడి అస్త్రం కొత్తపేట :** గుండెపోటుకు గురై ఆసుపత్రికి తరలివచ్చిన వ్యక్తికి సకాలంలో వైద్యులు ఇంజెక్షన్ ఇచ్చి ఆ వ్యక్తి ప్రాణాలు కాపాడిన సంఘటన గురువారం కొత్తపేట లో చోటు చేసుకుంది.కొత్తపేట మండలంలోని వానపల్లి గ్రామానికి చెందిన ఒగ్గు తాతారావు 86 గుండెపోటుతో సిహెచ్సీ ఆసుపత్రికి రాగా డాక్టర్లు వంశీ, వీరబాబు సకాలంలో స్పందించి, ప్రభుత్వం అందుబాటులో ఉంచిన అనే ఇంజెక్షన్ ఇవ్వడం వల్ల ఆయన 90% వరకు కోలుకుని ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారు.అత్యవసర పరిస్థితుల్లో ఖరీదైన చికిత్సకు ప్రత్యామ్నాయం.ఈ సందర్భంగా ?కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఇంజెక్షన్ యొక్క ధర సుమారు ?50,000 నుండి ?60,000 వరకు ఉంటుంది. అయినప్పటికీ, ప్రజల ప్రాణాలను కాపాడాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ఇంజెక్షన్‌ను ప్రతి సిహెచ్సీ (%జశీఎఎబఅశ్‌ఎ ఎముశ్రీష్ట్ర జవత్‌తీవ%) లో రెండు ఇంజెక్షన్స్ ఎల్లప్పుడూ ప్రభుత్వం ఉచితంగా అందుబాటులో ఉంచుతోంది.?గుండెపోటు వచ్చినప్పుడు ప్రతి నిమిషం చాలా ముఖ్యం. ఖరీదైన ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లే బదులు, దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే తక్షణ చికిత్స లభిస్తుంది. ?ప్రజలకు విజ్ఞప్తి ఈ ముఖ్యమైన విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. గుండెపోటు లక్షణాలు కనిపించిన వెంటనే ఏ మాత్రం ఆలస్యం చేయకుండా, దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఈ ఉచిత చికిత్సను



ఉపయోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ సమాచారం ఇతరులకు కూడా తెలియజేసి వారి ప్రాణాలు కాపాడటానికి సహాయపడండి. ?గుర్తుంచుకోండి: ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా లభించే ఈ ప్రాణరక్షక ఇంజెక్షన్ మీ ప్రాణాలను కాపాడగలదు!

## జనగాం జిల్లా బొమ్మకూర్ గ్రామంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు ఘనంగా

**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగాం జిల్లా నర్మెట్ట మండలం బొమ్మకూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవ 2025 కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వచ్ఛతా హీ సేవ-2025 ప్లకార్డులతో ర్యాలీ, మానవహారం, ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. అదనంగా శ్రమదానం చేసి పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. అలాగే విద్యార్థుల మధ్య చిత్రలేఖన పోటీలు నిర్వహించబడ్డాయి స్వచ్ఛత అనేది మన ఆరోగ్యానికి పునాది. శుభ్రతను కాపాడితే రోగాలు దూరంగా ఉంటాయి. విద్యార్థులు చిన్నప్పటి నుంచే స్వచ్ఛత అలవాటు చేసుకుంటే సమాజం మొత్తం ఆరోగ్యవంతంగా, అందంగా ఉంటుంది. ఈ స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం అందరికీ ఒక మంచి అవగాహన కలిగించగలదు అని ప్రధానోపాధ్యాయులు మెరుగు రామరాజు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన అతిథిగా గ్రామ పంచాయతీ కార్యదర్శి సుజాత పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా పారిశుద్ధ్య సిబ్బంది మంగ్య, యాదయ్య, వెంకట, సిద్దయ్య, చిలకమ్మలకు పాఠశాల తరపున సన్మానం చేశారు ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు మెరుగు రామరాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు కృష్ణవేణి, రాజకీరణ్, ఆరోగ్య మేరీ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.




## ప్రజ్ఞాపూర్ పెద్ద చెరువుకు కాలువను ఏర్పాటు చేయాలి

### సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ పెద్ద చెరువు మత్తడికి అనుకూలంగా మత్తడి నుండి బ్రిడ్జి వరకు ప్రత్యేక కాలువ నిర్మాణం ఏర్పాటు చేసి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రోడ్డును రవాణా సదుపాయానికి అనుకూలంగా చేయాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత నెల రోజుల కాలంలో సుమారు నాలుగైదు సార్లు పెద్ద చెరువు నిండి మత్తడి రావడంతో ప్రజ్ఞాపూర్ కాలనీలతోపాటు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రహదారి మీద నుండి నీరు వెళ్లడం వల్ల కాలనీ వాళ్లతో పాటు, వివిధ అవసరాల రీత్య రోడ్డుపైన వెళ్తున్న వారికి తీవ్రమైన సౌకర్యం ఏర్పడుతుంది. ప్రమాదాలు జరుగుతున్నాయి. మున్సిపల్ మరియు ఇరిగేషన్ అధికారులు వెంటనే జోక్యం చేసుకొని కాలువను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రంగారెడ్డి బండ్ల స్వామి పాల్గొన్నారు.

## ప్రజారోగ్యం మా బాధ్యత.. అదే కాంగ్రెస్ ఘనత..

### సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
### ఫరూక్ నగర్ మండలానికి 48 చెక్కుల రూపంలో 15 లక్షలు
### ఆర్థికంగా బాగు లేకున్నా ఆరోగ్యానికి రక్షణ గా ఉన్నామని వెల్లడి..



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** నిరుపేదలు వైద్యం కోసం వేలు, లక్షలు వెచ్చించాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం వారికి అండగా నిలబడుతుంది.. వారి ఆరోగ్యాన్ని నిరంతరం రక్షిస్తుంది.. అను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఫరూక్ నగర్ మండలానికి చెందిన రూ.15 లక్షల విలువైన 48 చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం చేపట్టిన అడ్డగోలు కార్యక్రమాల వల్ల ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి దీనంగా ఉందని, అయినప్పటికీ ప్రజల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకూడదన్న ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ, సీఎం సహాయనిధి కార్యక్రమాలు యధావిధిగా కొనసాగుతున్నాయని ఆయన వెల్లడించారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో ఉందో ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఆయన సూచించారు. నేతలు చల్ల శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్,దర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సహకారంతో వికలాంగునికి సహాయక కర్రలు అందచేత

### అందజేసిన బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కందివనం పర్యటనలో భాగంగా వికలాంగుడు శ్రీనివాసులు తనకు నడవడానికి చేతి కర్రలు లేవని,ఎటు వెళ్లలేకపోతున్నానని చేతి కర్రలకు కాస్త ఆర్థిక సాయం చేయాల్సిందిగా కోరగా స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి శ్రీనివాసులుకు అవసరమైన చేతికర్రలను అందిందిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు మామిడిపల్లి ఎంపిటిసి కాట్న రవీందర్,పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,పోమాల్ పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి,కాకునూరు మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, నాగిళ్ళ వెంకటేష్ చేతుల మీదుగా వికలాంగుడు శ్రీనివాసులు కి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో కందివనం మాజీ వార్డ్ మెంబర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పెనికేరు గ్రామ వైఎస్ఆర్ పార్టీ పార్టీ ప్రెసిడెంట్ గా గుత్తుల జయరాజ్ నియామకం.



**సామాన్యుడి అస్త్రం కోనసీమ జిల్లా:** పెనికేరు వైఎస్ఆర్ గ్రామ పార్టీ ప్రెసిడెంట్గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం పెనికేరు గ్రామానికి చెందిన గుత్తుల జయరాజును నియమించారు. ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయం నిన్నటి రోజు అనగా ఆదివారం నా ఉత్తర్వులు జారీ చేసింది. పెనికేరు గ్రామంలో గుర్తింపు పొందిన గుత్తుల జయరాజ్ వైఎస్ఆర్ పార్టీ సానుభూతి పరుడిగా ఉన్నారు. తనకు ఈ పదవ రావడానికి సహకరించిన జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు, కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డికి, మాజీ పార్టీ ప్రెసిడెంట్ జుత్తుగా శ్రీనివాస్ కు, ఆలమూరు మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు తమ్మన శ్రీనివాస్ కు మరియు నాయకులకు కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా పార్టీ కోసం పాటుపడతారని ఈ సందర్భంగా గుత్తుల జయరాజ్ తెలిపారు.

# షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలి

**ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ తక్షణమే ప్రకటించాలి.ఏపీ ఆదివాసీ జేఏసీ,భారత్ ఆదివాసీ పార్టీ.**

**ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు తక్షణమే భర్తీ చేయాలి.**

**ఐటీడీఏ ద్వారా ట్రైకార్ రుణాలు మంజూరు చేయాలి.**

**ఏజెన్సీ ప్రాంతాల్లో ఉద్యోగాలు స్థానిక ఆదివాసీలకే హామి ఏమైంది.బాబు.ఏపీ ఆదివాసీ జేఏసీ,భారత్ ఆదివాసీ పార్టీ,ఆదివాసీ నిరుద్యోగుల సంఘం సూటి ప్రశ్న?**



**సామాన్యుడి అస్త్రం దేవీ పట్నం :** షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించి తక్షణమే ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్,భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర ఉప అధ్యక్షులు ఆదివాసీ నిరుద్యోగుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెల్లం శేఖర్ మాట్లాడుతూ ఏపీ సీఎం ఎన్నికల ముందు ఆదివాసీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీని అమలుచేయాలని,షెడ్యూల్డ్ ప్రాంతంలో ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన 5వ,షెడ్యూల్డ్ భూ భాగంలో ఉన్న ఆదివాసీల హక్కులు చట్టాలు, ఉద్యోగ, ఉపాధి, అభివృద్ధి, సంక్షేమం పటిష్టంగా అమలు చేయాలని, 2025 మెగా డీఎస్సీలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయటంతో షెడ్యూల్డ్ ప్రాంత ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.వాస్తవానికి షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉపాధ్యాయ నియామకాల ఆదివాసీ పట్టా భద్రులతోనే భర్తీ చేయాలని,షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని, ఐటీడీఏ ద్వారా ట్రైకార్ రుణాలు మంజూరు చేయాలని, వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు స్థానిక ఆదివాసీలతో వంద శాతం భర్తీ చేయాలని,ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ ఏర్పాటు చేసి యుద్ధప్రాతిపదికన షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలని ,షెడ్యూల్డ్ ప్రాంత హక్కులు,చట్టాలు పటిష్టంగా అమలు చేయకుండ ఉల్లంఘించిన ప్రభుత్వాలకు ఆదివాసీలందరూ భవిష్యత్ లో ఓటు బ్యాంక్ తో తగిన గుణపాఠం చెబుతారన్నారు హెచ్చరించారు.

# ఉపాధి హామీ పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ఎంపీడీఓ ఆఫీస్ నందు ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2006వ సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వంలో మన్మోహన్ సింగ్ ముందు చూపుతో ప్రవేశపెట్టారు. అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా వ్యవసాయ పనులు లేని రోజుల్లో పేదలని ఆదుకునే విధంగా ఈ యొక్క పథకాన్ని ప్రవేశపెట్టి పేదల ఆకలి తీర్చింది ఇందిరమ్మ ప్రభుత్వమని తెలిపారు. ఒక రోజుకి అధికారులు ఇచ్చిన కొలతల ప్రకారం పనిచేసిన వారికి 307 రూపాయలు వర్తిస్తాయి.15 రోజుల్లో మీ యొక్క ఖాతాలో డబ్బులు జమవుతాయి. పనిచేసే ప్రదేశాల్లో త్రాగునీరు, సేద తీరేందుకు టెంట్లు, మెడికల్ కిట్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. మండల వ్యాప్తంగా 12 లక్షల రూపాయలతో 701 టీములకు గాను 3503 మంది ఈ పథకం ద్వారా ఈ పనిముట్లను అందుకుంటున్నారని తెలియజేశారు. ఇందిరమ్మ పథకం అవలంబిస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క నిరుపేద కుటుంబం సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. మంజూరైనటువంటి ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగా ఇంటి పనులను పూర్తి చేసుకోవాలని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఎవరు అధైర్య పడకూడదు అని తెలిపిన పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నరేష్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఏపిఓ ఉదయశ్రీ, ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య, మైనారిటీ అధ్యక్షుడు రహీం భాషా, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, పిఏసిఎస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు తగ్గించి మా నోటికాడ బువ్వ గుంజుకోవద్దు

**కాంగ్రెస్ కి ఓట్లు వేసినందుకు జీతాలు తగ్గిస్తారా?**

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు హాస్టల్ వర్కర్ల ధర్నా**

**ముఖ్యమంత్రి ,మంత్రికి సమస్యలు వివరిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే పాయం**







**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** జీతాలు తగ్గించి మా నోటి కాడ బువ్వ గుంజుకోవద్దంటూ గిరిజన హాస్టల్ వర్కర్లు పినపాక ఎమ్మెల్యే కార్యాలయం ముందు మణుగూరులో ధర్నా నిర్వహించారు. ఓట్లువేసి కాంగ్రేస్ ని గెలిపించినందుకు మా జీతాలు తగ్గిస్తారా? అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు . బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఇచ్చిన జీవోలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి జీతాలు తగ్గించాలని నిర్ణయించడం ఎంతవరకు న్యాయమని హాస్టల్ వర్కర్లు ప్రశ్నించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ జేఏసీ మరియు గిరిజన సంక్షేమ శాఖ అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో హాస్టల్ వర్కర్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమస్యలతో పూర్ణ వింత పత్రాన్ని గిరిజన హాస్టల్ వర్కర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి,మంత్రితో మాట్లాడుతా గిరిజన కార్మికుల జీతాలు తగ్గించే విధంగా ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని రద్దు చేసే విధంగా ముఖ్యమంత్రి తోటి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి తో రేపు హైదరాబాదులో మాట్లాడుతానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. జీతాలు తగ్గించే జీవో 64 క్యాటరింగ్ జీవో 527 రద్దు చేయించటానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించే విధంగా ప్రభుత్వంతో మాట్లాడతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా నాయకులు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మాచారి మాట్లాడుతూ డైలీ వేజ్ వర్కర్ల జీతాలు తగ్గించే జీవో 64 ను ఔట్సోర్సింగ్ వర్కర్ల జీతాలు తగ్గించే జీవో 527 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు జీవో 64 వల్ల డైలీ వేజ్ వర్కర్ల జీతాలు 26,800 నుండి 11700కు తగ్గించారని ఆందోళన వ్యక్తం చేశారు. జీవో 527 అమలు చేయడం ద్వారా అవుట్సోర్సింగ్ వర్కర్ల జీతాలు 15,600 రావాల్సి ఉండగా 9200కే తగ్గించారని పేర్కొన్నారు జీతాలు తగ్గించే ఈ రెండు జీవోలను రద్దు చేసే విధంగా వత్తిడి చేయాలని జేఏసీ కోరింది. గిరిజన వర్కర్లకు అన్యాయం జరుగుతుంటే ఉమ్మడి జిల్లాలో ఉన్న ఐదుగురు గిరిజన ఎమ్మెల్యేలు ఎందుకు నోరు విప్పటం లేదని జేఏసీ ప్రశ్నించింది. బీఆర్ఎస్ గవర్నమెంట్లో వచ్చిన జీతాలు తగ్గించే జీవోలను కాంగ్రెస్ గవర్నమెంట్ అమలు చేయడంగా ఉందన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఒక్కటేనా అని జేఏసీ ప్రశ్నించింది. జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం26800/- డైలీ వేజ్ వర్కర్లకు ఆరు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని జీవో 60 ప్రకారం 15,600 చొప్పున 15 అవుట్సోర్సింగ్ వర్కర్లకు 10 నెలల బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె యధావిధిగా కొనసాగుతుందని జేఏసీ ప్రకటించింది. ఏడో రోజు సమ్మెకు సిపిఎం మణుగూరు సీనియర్ నాయకుడు నెల్లూరు నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గద్దల శ్రీనివాస్ రావు, వ్యవసాయం సంఘం నాయకుడు నైనారపు నాగ్వేవర రావు, సమ్మెకు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హీరాలాల్, చందా జలంధర్, కౌసల్య, పండా మంగమ్మ కుమారి, రామచంద్రయ్య, జీవా, లక్ష్మి, ముసలయ్య, పాపయ్య,శ్రీరాములు, స్వరూప, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో రావులపాలెంలో ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

పలు దేవాయలాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి సేవా కార్యక్రమాలు చేపట్టిన పార్టీ శ్రేణులు.



**సామాన్యుడు అస్త్రం కోనసీమ జిల్లా:** రావులపాలెం.బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు.దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా బుధవారం నాడు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రావులపాలెంలో పలు చోట్ల బర్తడే వేడుకలను ఘనంగా జరుపుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించారు బీజేపీ నాయకులు రావులపాలెంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అర్చకులు మోడీజీ పేరుతో శ్రీ సీతారామలక్ష్మణ హనుమాన్ స్వామివార్లకు పూజలు చేసి ఆశీర్వదించారు బ్రైట్ లైట్ అంధుల వృద్ధుల అనాధల ఆశ్రమంలో దివ్యాంగుల చేతులు మీదుగా కేక్ కటింగ్ నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు మోడీ పుట్టినరోజను పురస్కరించుకుని అనంతరం అన్నపూర్ణదేవి సంస్థ సభ్యులు.బీజేపీ నాయకులు మద్దింశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు భోజనాలు ఏర్పాటు చేసి పండ్లును అందజేశారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మూడు సార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా మూడు సార్లు దేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ దేశానికి సేవలను అందిస్తు దేశరక్షణ భద్రత కొరకు ఎన్నో అద్భుతమైన నిర్ణయాలతో దేశాన్ని అభివృద్ధి పధంలో నడిపిస్తున్న నాయకుడన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు. నియోజకవర్గ కో కన్వీనర్ గంధ్రోతు వీరగోవిందరావు.నాయకులు కంకటాల వెంకటరత్నం (నాని ). బొర్రా ఆంజనేయులు. నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## గ్రామగ్రామాన నాణ్యమైన విత్తన కార్యక్రమం



**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా, 18-09-2025న కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం సిరిసెడు, వనతడుపుల గ్రామాల్లో వరి క్షేత్రాలను శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా పంటలో ఆకుముడత లక్షణాలు గమనించి, నివారణకు లీటరు నీటికి 2 గ్రాముల కార్టాప్ హైడ్రోక్లోరైడ్ కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త డా. బి. రాంప్రసాద్, శాస్త్రవేత్తలు డా. జి. ఉషారాణి, ఇ. ఉమారాణి, మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణ, విస్తరణ అధికారిణి మమత, రాకేష్ తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు

## కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర అనుబంధ విభాగాల కార్యదర్శి మరియు సంయుక్త కార్యదర్శి



**సామాన్యుడి అస్త్రం కోనసీమ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున కొత్తపేట నియోజకవర్గం నుండి రాష్ట్ర ఐటీ విభాగం విభాగం జాయింట్ సెక్రెటరీ గా భూపతిరాజు శివ సూర్యనారాయణ రాజు (సుధీర్ వర్మ) మరియు రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం సెక్రటరీ కొల్లి శ్యాంసన్ లు ఎన్నికైనారు. వారిని ఈరోజు రావులపాలెం మండలం గోపాలపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆయన స్వగృహం వద్ద పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాచపల్లి గ్రామంలో హైమస్ట్ లైట్స్ ప్రారంభం



**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట :** ఇల్లంతకుంట మండలం రాచపల్లి గ్రామంలోని ప్రకృతి వనం కూడలిలో రూ.1.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన హైమస్ట్ లైట్స్ను కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మూడేత్తుల మల్లేశ్ గురువారం ప్రారంభించారు ఈ సందర్భంగా మల్లేశ్ మాట్లాడుతూ హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ప్రణవ్ బాబు కృషి ఫలితంగానే ఈ లైట్లు ఏర్పాటు అయ్యాయి. గ్రామ అభివృద్ధి దిశగా ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు కొనసాగిస్తాం” అని తెలిపారు. గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు ప్రణవ్ బాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ లైట్లతో రాత్రివేళల్లో రాచపల్లి మరింత వెలుగుతో మెరవనుంది

# కమ్మదనం గురుకులంలో విద్యార్థులకు ఎన్నో సమస్యలు

సందర్శనకు వెళ్తే...విద్యార్థి సంఘాల ప్రవేశానికి ప్రిన్సిపల్ అడ్డుకట్ట.

ఏ సమస్య లేకపోతే లోపలికి ఎందుకు అనుమతించరు..?

ప్రశ్నించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్

కమ్మదనం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తీరుపై విద్యార్థి సంఘం మండిపాటు




**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** కమ్మదనం తెలంగాణ సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో సమస్యలు ఉన్నాయని పక్కా సమాచారం వచ్చిన నేపథ్యంలో విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ పాఠశాలను సందర్శించడానికి వెళ్ళారు. అయితే వాచ్మెన్ అడ్డుకోవడంతో పాటు, ప్రిన్సిపల్ కూడా స్పష్టంగా లోపలికి అనుమతి లేదని తేల్చి చెప్పారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ సమస్యలు లేకుంటే లోపలికి ఎందుకు అనుమతించట్లేదు..? అని ఆయన ప్రశ్నించారు. విద్యార్థుల సమస్యలను వెలుగులోకి తెచ్చి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళడమే విద్యార్థి సంఘాల ఉద్దేశమని, అలాంటి సంఘాలను అడ్డుకోవడం అనేది విద్యా హక్కులను అణచివేయడమేనని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వం నిజంగానే అన్ని మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పిస్తే విద్యార్థి సంఘాల సందర్శనలను ఎందుకు నిరోధిస్తున్నారని ఆకాష్ నాయక్ ప్రశ్నించారు. విద్యార్థి సమస్యలపై చర్చించాల్సిన సమయంలో సంఘాలపై నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడం సరికాదని ఆయన హెచ్చరించారు. విద్యార్థుల కోసం పోరాడే సంఘాలను అడ్డుకుంటే ప్రజలు మౌనం వహించరు. తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. గట్టి గుణపాఠం చెప్పేందుకు విద్యార్థి సమాజం సిద్ధంగా ఉందని ఆకాష్ నాయక్ స్పష్టం చేశారు. కమ్మదనం గురుకుల పాఠశాలలో విద్యార్థుల సమస్యలతో పాటు అనేక అక్రమాలు జరిగాయని తమకు సమాచారం తెలుస్తోందని తప్పకుండా వీటిపై విచారణ జరిపే వరకు విద్యార్థి సంఘం ఊరుకోదని హెచ్చరించారు.

# బీఆర్ఎస్ కార్యకర్తలు అక్రమ కేసులకు బయపడొద్దు

ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి

కొత్తపేట,ఇప్పలపల్లి లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

స్థానిక నాయకుల చేతులమీదుగా చెక్కులు అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** బీఆర్ఎస్ కార్యకర్తలపైన పెట్టె అక్రమ కేసులకు ఎవరు బయపడొద్దని అవసరమైతే కార్యకర్తల కోసం ఎక్కడికైనా రావడానికి నేను సిద్ధంగా ఉన్నానని కేశంపేట మండలంలోని కొత్తపెట్ మరియు ఇప్పలపల్లి గ్రామాలలో మంజూరైనా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కొత్తపేట గ్రామానికి చెందిన కొండి రమేష్,ప్యారసాని లక్ష్మమ్మ, మరియు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన కొమ్ముగారి అశ్విత్,కొమ్ముగారి అక్షయ్ కుమార్ లకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసు ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల గ్రామానికి వెళ్లి స్థానిక నాయకుల చేతుల మీదుగా అందజేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కొత్తపేట మాజీ సర్పంచ్ కామ్లెకర్ నవీన్ కుమార్,మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్,ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు,మాజీ ఎంపిటిసి జంగయ్య,కేశంపేట మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, అల్వాల్ మాజీ సర్పంచ్ శ్రీను,పోమాలపల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి,పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాంద్ర విష్ణువర్ధన్ రెడ్డి,కాకునూరు మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి,తొమిది రేకుల మాజీ ఎంపిటిసి యాదయ్య, నిడదవెల్లి మాజీ సర్పంచ్ జంగయ్య,సంతాపూర్ మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ రాజు,నాగిల వెంకటేష్,బద్రు నాయక్ మాజీ ఉప సర్పంచ్ నరేష్,సాజీద్ ఇప్పలపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్,నాయకులు జగన్ రెడ్డి, సాజీద్, యాదయ్య గౌడ్,క్రిష్ణ,కుమార్ గౌడ్,కర్నాటి దర్శన్, మహేందర్ రెడ్డి, లక్ష్మయ్య, రజినీకాంత్ గౌడ్, వెంకటయ్య, సంతోష్, భాను, క్రిష్ణ, బాలు, విజయ్,శ్రీను లక్ష్మయ్య, నాగరాజు ఫైజాల్, మల్లేష్,మురళి,గడ్డమెది శ్రీను, రామస్వామి, సహదేవ్ సత్తయ్య డాక్టర్ వెంకటేష్ చంద్రయ్య,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట లో రోడ్డు ప్రమాదం యువకుడు మృతి





**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్:** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ శివారులో శాంతినగర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్‌ను అశోక్ లేలాండ్ వాహనం ఢీకొనడంతో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే, మృతుడు వీణవంక మండలం కొండపాక గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఈ ఘటనతో అక్కడ స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు

# సైగల భాష అందరూ నేర్చుకోవాలి

**ప్రపంచమంతా ఒకే సైన్ లాంగ్వేజ్ ఉండాలి:**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ :** సైగల భాష అందరూ నేర్చుకోవాలని ప్రపంచమంతా యూనివర్సల్ గా ఒకే సైన్ లాంగ్వేజ్ ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. అంతర్జాతీయ సైన్ లాంగ్వేజి వారోత్సవాలు ఈనెల 22 నుండి 28 వరకు నిర్వహించనున్నారు. విద్యానగర్లోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో ముందస్తు అంతర్జాతీయ సైన్ లాంగ్వేజి దినోత్సవం గురువారం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ భాషలు లేని కాలంలో సైగల ద్వారానే కమ్యూనికేషన్ ఉండేదని తెలిపారు. అందువల్ల సైన్ లాంగ్వేజిని చిన్నచూపు చూడొద్దని అన్నారు. ప్రపంచమంతా ఒకే సైన్ లాంగ్వేజి ఉండడం ద్వారా అంతర్జాతీయంగా దివ్యాంగులకు ఎంతో మేలు జరుగుతుందని సూచించారు. దివ్యాంగుల భావాలను అర్థం చేసుకొని వారితో మెరుగైన కమ్యూనికేషన్ ఉండాలనే ఉద్దేశంతో జిల్లాలో అక్షయ్ ఆకృతి ఫౌండేషన్ ద్వారా అధికారులకు, ఉత్సాహం ఉన్నవారికి సైన్ లాంగ్వేజి నేర్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ భాష నేర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తమ సర్వీసులో ఒకసారైనా అంధుల, బధిరుల పాఠశాలల్లో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ బధిరుల పాఠశాలలో విద్యార్థులకు ఇదివరకే టైలరింగ్, రైటింగ్ వంటి స్కిల్స్ లో శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, డ్రాయింగ్, మొబైల్ రిపేరింగ్ వంటి రంగాల్లో కూడా వీరికి శిక్షణ ఇవ్వనున్నామని పేర్కొన్నారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.వెంకటేష్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి అనేక చట్టాలు ఉన్నాయని తెలిపారు. చట్టం ప్రకారం దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి వంటివి అందజేయాలని తెలిపారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కచ్చితంగా అమలుపరచాలని అన్నారు. దివ్యాంగుల చట్టాలను వారికి వివరించేందుకు ఉపాధ్యాయులు, అధికారులు ఈ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కరీంనగర్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఇండియన్ సైన్ లాంగ్వేజ్ నేర్చుకోవడంతోపాటు అధికారులకు నేర్పించడం మంచి విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఐ.ఈ.పి.ఐ.డి బాధ్యులు డాక్టర్ హిమాన్షు, ప్రియాంక, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జి సి డి ఓ కృపారాణి, తహసిల్దార్ నరేందర్, బధిరుల పాఠశాల ప్రిన్సిపాల్ కమల పాల్గొన్నారు.




## మద్యం కంటే యూరియా ప్రమాదమా..?

ప్రభుత్వ తీరుపై కామన ప్రభాకరరావు ఆగ్రహం...



**సామాన్యుడి అస్త్రం కోనసీమ :** పంటలు పండిస్తాం యూరియా అందించమంటే యూరియా వాడటం వల్ల క్యాన్సర్ వస్తుందని దానికి రైతులే కారణమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరోపణలు చేయడం దుర్మార్గమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు అన్నారు. చంద్రబాబు తన మాటలను వెంటనే ఉపసం హరించుకోవాలని డిమాండ్ చేశారు. బుధవారం మండపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జరిగిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ కూటమి సర్కారు అమ్ముతున్న లిక్కర్ కన్నా యూరియా ప్రమాదం కాదని పేర్కొన్నారు.సంవత్సరానికి సుమారు రూ.30 వేల కోట్ల పైచిలుకు విలువైన మద్యాన్ని టార్గెట్ పెట్టి ప్రజల చేత త్రాగిస్తూ, ప్రజల అనారోగ్యానికి, ముఖ్యంగా క్యాన్సర్ కు గురిచేస్తున్నది ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. యూరియా వాడకం వల్ల క్యాన్సర్ వస్తుందని చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కూటమి సర్కారుకు ప్రజల సంక్షేమ పట్ల ఏమైనా చిత్తశుద్ధి ఉంటే ముందుగా మద్యం లాంటి ప్రమాదకరమైన పదార్థాలను నిషేధించాలని తద్వారా ప్రజల ఆరోగ్యాన్ని,సంక్షేమాన్ని కాపాడాలని కామన కోరారు. నిన్నటిదాకా యూరియా అందించమంటే గత సంవత్సరం కంటే ఎక్కువ అందించామని, యూరియాను రైతులు అధికంగా వాడుతున్నారని,నిల్వ పెట్టుకుంటున్నారని, యూరియా అక్రమదారి పడుతుందని పచ్చి అబద్ధాలు చెప్పిన కూటమి ప్రభుత్వం నిన్న కలెక్టర్ల సమావేశంలో యూరియాను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సాక్షాత్తు ప్రకటించడం రైతులపై చేసిన ఆరోపణలు తప్పుని, రైతులకు క్షమాపణ చెప్పాలని కామన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం వాడుకోదని ఆ మేరకు బస్తాకు రూ.800ల చొప్పున రైతుల ఖాతాలో జమ చేస్తామని ఇప్పుడు చెప్పడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కుదిరిన అక్రమ ఒప్పందం బయటపడిందని ధ్వజమెత్తారు. పైగా యూరియా అందటం లేదని రైతులు, ప్రతిపక్షాలు, రైతు,కౌలురైతు సంఘాలు వివిధ రూపాల్లో వాస్తవాలను వెలుగులో తీసుకొస్తే అబద్దాల ప్రచారం చేస్తున్నారని మీ మీద కేసులు పెడతామని బెదిరించిన చంద్రబాబునాయుడు ఇప్పుడేమీ సమాధానం చెబుతారని ప్రశ్నించారు. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన రోజు నుండి ఇప్పటివరకు భూ పరిక్షలు చేయలేదన్నారు. పైగా ఒక్క కేజీ సూక్ష్మ పోషకాలు అందించలేదన్నారు. నామ మాత్రమే పచ్చిరొట్ట విత్తనాలు ఇచ్చి చేతులు దులుపుకుందన్నారన్నారు. సేంద్రియ ఎరువులు వాడాలని, జీవన ఎరువులు వాడాలని ఉచిత సలహాలు ఇవ్వటం సిగ్గుచేటు అన్నారు. వాటిని సబ్సిడీ రూపంలో అందించడానికి ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదని అలాంటప్పుడు రసాయన ఎరువులు వాడకపోతే దిగుబడి రాదని, పెట్టిన పెట్టుబడి,చెల్లించిన కౌలు కోసం చేసిన అప్పులు ఎలా తీర్చాలని ఆందోళనతో రసాయన ఎరువులు వాడుతున్నారనన్నారు. క్షేత్రస్థాయిలో ఎవ్వరూ వ్యవసాయం చేస్తున్నారో ఈ ప్రభుత్వానికి సోదిలో ఉందా అని గుర్తు చేశారు. ప్రతి ఏడాది పెరుగుతున్న ,ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు తదితర ఇన్ పుట్స్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని పెట్టిన పెట్టుబడి కూడా రావటం లేదని అనేక కష్టాలకు నష్టాలకు ఓర్చి పంటల పండిస్తూ సమాజ అభివృద్ధికి దోహదపడుతున్న రైతులను కించపర్చడం బాధాకరమన్నారు. పండించిన పంటలకు కనీసం ఖర్చులు కూడా రాని పరిస్థితులలో,దిక్కుతోచని స్థితిలో రైతాంగం ఆత్మహత్యలు చేసుకుంటుంటే వారిని ఆదుకోవాల్సింది పోయి ఆరోపణలు చేయటం హీనమైన చర్యన్నారు. రాష్ట్రంలో 80శాతం పంటలు పండిస్తున్నది కౌలు రైతులే వీరికి గుర్తింపు కార్డులు లేవని బస్తాకు రూ.800లు చొప్పున ఇస్తే సాగు చేయని భూ యజమానులకు వెళతాయి తప్ప వాస్తవ సాగుదారులైన కౌలురైతులకు అందే అవకాశం లేదన్నారు.ఒక రకంగా చెప్పాలంటే సాగు చేయని భూ యజమానులకు అందించే పథకం లాగా తయారువుతుంది తప్ప కౌలురైతులకు న్యాయం జరగదన్నారు. క్రమంగా ఎరువుల సరఫరా చేసే విధానానికి స్వస్తి పలికి గ్యాస్ లాగా నగదు బదిలీ పథకాన్ని ప్రవేశపెట్టి క్రమంగా ఎరువులు అందించే బాధ్యత నుండి తప్పుకోవటానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయన్నారు. దీనివల్ల వ్యవసాయ రంగం కుదేలవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సాయిల్ టెస్టు చేయడం లేదు.సాయిల్ టేస్ట్ లో ఏ పోషకాలు లోపంగా ఉన్నాయే నిర్ధారణ చేసిన రిపోర్టు భూ యజమానులకు ఇవ్వక పోవడం వలన రైతులకు ఎటువంటి ఎరువుల వాడాలో తెలియడం లేదు.కూటమి సర్కారు ఆధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పట వరకు ఒక్క కేజీ సూక్ష్మ పోషకాలు ఇవ్వలేదని,జీవన ఎరువుల మాటే మార్చారన్నారు.కేంద్రప్రభుత్వం ఎరువుల సబ్సిడీ తగ్గించుకునేందుకు మరోవైపు వ్యవసాయాన్ని దెబ్బ తీసి విదేశాలపై ఆధారపడే విధంగా చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.క్రమంగా భూములను ,వ్యవసాయాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నంలో భాగంగానే యూరియా వాడితే క్యాన్సర్ వస్తుందని విషప్రచారం చేయడం మానుకోవాలని భవిష్యత్తులోనైనా పచ్చిరొట్ట విత్తనాలు, జీవన ఎరువులు సాగు చేసే రైతులకు,కౌలురైతులకు అందించి ప్రోత్సహించాలని కామన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తక్షణం రాష్ట్ర రైతాంగంకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు క్షమాపన చెప్పి రైతులకు కావలసిన ఎరువులు, యూరియా లను ఏం అర్ పి రేట్ల కు సరఫరా చేయాలని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ డిమాండ్ చేస్తున్నదని పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

-తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో గురువారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది.పాములపర్తి గ్రామానికి చెందిన పిట్ల యాదయ్య కు 60000 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్.

# హఫీజ్‌పేట్ జనప్రియనగర్‌లో గాంధీ పర్యటన





**సామాన్యుడి అస్త్రం, హఫీజ్ పేట్ :** నిన్న రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియనగర్ ఫేజ్1లో బావి చుట్టూ ఉన్న ప్రహరీ గోడ కూలింది. ఈ విషయాన్ని తెలుసుకున్న పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో పాటు జి హెచ్ యం సి సంబంధిత అధికారులతో కలిసి సంఘటన స్థలాన్ని పర్యటించి, సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల సమయంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం తప్ప బయటకు రావొద్దని సూచించారు. బావి చుట్టూ ఉన్న ప్రాంత ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, అధికారులు తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, జి హెచ్ ఎం సి డిజాస్టర్ మేనేజ్మెంట్, మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ సమస్య వచ్చిన వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య విభాగం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కూడా ఆయన సూచించారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అని చెబుతూ గాంధీ ప్రజలకు 16 సూచనలు చేశారు. వాటిలో తడిసిన విద్యుత్ స్తంభాలు, వైర్లు ముట్టుకోరాదు, తడి చేతులతో స్విచ్ బోర్డులు ఆపరేట్ చేయరాదు, గాలివానలతో తెగిన వైర్లకు దగ్గరగా వెళ్లరాదు, ఇంటి పరికరాలను వర్షం సమయంలో ఆఫ్ చేయాలి వంటి సూచనలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో బల్దియా అధికారులు డి ఈ శ్రీదేవి, ఏ ఈ ప్రతాప్, నాయకులు గౌతమ్ గౌడ్, దాత్రినాథ్ గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్, సాదిక్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ హిమాయత్‌నగర్ టీటీడీ ఆలయ చైర్మన్‌గా లోకల్ అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా జనసేన తెలంగాణ ఇన్‌ఛార్జ్ శంకర్ గౌడ్

సామాన్యుడి అస్త్రం, హైదరాబాద్

హైదరాబాద్ నగరానికి మధ్యలో హిమాయత్‌నగర్‌లో ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం (టి టి డి) ఆలయం లక్షలాది భక్తుల ఆధ్యాత్మిక నిలయం. ఈ ఆలయం నిర్వహణ, అభివృద్ధి బాధ్యతలు స్వీకరించడం గౌరవప్రదమైనదే కాకుండా అత్యంత కీలకమైనదీ. అలాంటి పదవికి ఇటీవల జనసేన పార్టీ తెలంగాణ ఇన్‌ఛార్జ్, ప్రజానాయకుడు శంకర్ గౌడ్ నియమితులైయ్యారు.

**పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో :**
జనసేన పార్టీ స్థాపకుడు, ప్రజానాయకుడు పవన్ కళ్యాణ్ ఆశీస్సులు, మార్గదర్శకత్వంతో ముందుకు సాగుతున్న శంకర్ గౌడ్‌కు ఈ నియామకం రావడం ఆయన రాజకీయ జీవనానికి మరొక పెద్ద గుర్తింపు. పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యలపై ఎప్పుడూ పోరాడుతుంటే, ఆయన అనుచరుడిగా శంకర్ గౌడ్ తెలంగాణలో ప్రజా బలగాన్ని విస్తరించడంలో ముందుండారు. పార్టీకి పునాది బలపర్చడమే కాకుండా, ప్రజా సమస్యల పరిష్కారంలోనూ తనదైన ముద్ర వేసుకున్నారు.

**సేవతో మొదలైన ప్రయాణం – శంకర్ గౌడ్:**
శంకర్ గౌడ్ జీవితం సాధారణ కుటుంబం నుండి ప్రారంభమైనా, ఆయన లక్ష్యం ఎప్పుడూ అసాధారణమే. చిన్న వయసు నుంచే సమాజ సేవపై మక్కువ పెంచుకున్న ఆయన, పేదలకు అండగా నిలబడటంలో, యువతకు మార్గనిర్దేశం చేయడంలో ముందుండేవారు. పాఠశాల దశ నుంచే విద్యార్థి సంఘాలలో చురుకుగా పనిచేసిన ఆయన తర్వాత సామాజిక సంస్థల ద్వారా పేదలకు, కూలీలకు, చిన్న వ్యాపారులకు సహాయం చేశారు. అదే మార్గం ఆయనను రాజకీయాల్లోకి నడిపింది. తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీని బలపరిచే బాధ్యతను పవన్ కళ్యాణ్ అప్పగించగా, దానిని సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రతి జిల్లాలో పార్టీ కేడర్‌ను ఉత్సాహపరిచారు.

**రాజకీయ నాయకుడిగా – ప్రజా మిత్రుడిగా**



జనసేన తెలంగాణ ఇన్‌ఛార్జ్‌గా ఆయన ఎక్కడికెళ్లినా ప్రజలతో కలిసిపోతారు. ప్రత్యేకించి నిరుద్యోగ యువత, కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై గళమెత్తుతారు. ఆయన పద్ధతి వాదనలు కంటే సేవ, విమర్శల కంటే పరిష్కారం. ఇదే ఆయనకు ప్రజల్లో ఆదరణ తెచ్చింది.

**టీటీడీ ఆలయ చైర్మన్ బాధ్యత – భక్తి సేవ**
హిమాయత్‌నగర్‌లోని టీటీడీ ఆలయం తెలంగాణలోని హిందువులకు ఆధ్యాత్మిక కేంద్రం. ఈ ఆలయం భక్తులకు మెరుగైన సౌకర్యాలు, అభివృద్ధి కార్యక్రమాలు అందించే దిశగా శంకర్ గౌడ్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. ఆయన ఆలయ అభివృద్ధి ప్రణాళికల్లో భక్తులకు అనుకూలమైన సేవలు, సౌకర్యాలు, పారదర్శకత, ఆధునిక సదుపాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సంకల్పించారు.

**పవన్ కళ్యాణ్ – శంకర్ గౌడ్ బంధం**
పవన్ కళ్యాణ్ "సేవే రాజకీయానికి మూలం" అని చెబుతుంటారు. అదే భావనతో ఆయన అనుచరుడు శంకర్ గౌడ్ తన వ్యక్తిగత జీవనంలోనూ, రాజకీయాల్లోనూ నడుస్తున్నారు. భక్తుల సేవ చేయడం కూడా సమాజ సేవలో భాగమేనని ఆయన విశ్వసిస్తున్నారు. అందుకే ఆలయ చైర్మన్‌గా తన కొత్త బాధ్యతను పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజా సేవకు మిళితం చేయాలని నిర్ణయించుకున్నారు.

**భవిష్యత్తు కార్యాచరణ:**
ఈ నియామకం ద్వారా శంకర్ గౌడ్ భక్తుల మధ్య మరింత చేరువవుతారని, టీటీడీ ఆలయ సేవలు కొత్త దిశలో సాగుతాయని భావిస్తున్నారు. ఆయన చరిత్ర చూస్తే – విద్యార్థి నాయకత్వం నుండి సామాజిక సేవ, అక్కడి నుండి రాజకీయ రంగం, ఇప్పుడు ఆధ్యాత్మిక సేవ – ఇలా సమాజంలోని ప్రతి రంగంలో తన వంతు కృషి చేస్తూ ముందుకు సాగుతున్నారు.
"పార్టీ కోసం కాదు ప్రజల కోసం, పవన్ కళ్యాణ్ ఇచ్చిన మార్గదర్శకత్వం కోసం, భక్తుల సేవ కోసం ఈ పదవిని ఉపయోగిస్తాను" అని శంకర్ గౌడ్ సమీప వర్గాలకు చెప్పినట్లు తెలిసింది.
జనసేన తెలంగాణ ఇన్‌ఛార్జ్‌గా రాజకీయ రంగంలోనూ, ఇప్పుడు టీటీడీ ఆలయ చైర్మన్‌గా ఆధ్యాత్మిక రంగంలోనూ శంకర్ గౌడ్ సేవలు అందించబోతున్నారు. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు అద్దం పట్టేలా ఆయన ఈ బాధ్యతను నిర్వర్తిస్తారని భక్తులు, పార్టీ కార్యకర్తలు నమ్ముతున్నారు.

# బీహెచ్‌ఈఎల్ అంబేద్కర్ స్టేడియంలో బతుకమ్మ సంబరాలు





**సామాన్యుడి అస్త్రం, శేరిలింగంపల్లి:** మండల రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీహెచ్‌ఈఎల్ అంబేద్కర్ స్టేడియంలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ, "ఈ నవరాత్రి ఉత్సవంలో 40 పాఠశాలల నుండి సుమారు 2000 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం చాలా సంతోషకరం. సాంప్రదాయ దుస్తులు ధరించి తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తూ విద్యార్థులు ఆడిపాడి ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు" అని పేర్కొన్నారు. బతుకమ్మ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే పండుగగా రాష్ట్రవ్యాప్తంగా విశేషంగా జరుపుకుంటారని, ప్రతి ఒక్కరికీ అమ్మవారి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడి వారిని ఉత్సాహపరిచారు. కార్యక్రమాన్ని అసోసియేషన్ అధ్యక్షులు ఏ.ఆర్. పవన్ కుమార్, కార్యదర్శి పి. త్రిమూర్తులు, ఖజాంచి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ వేడుకలో మోటివేషనల్ స్పీకర్ శ్రీమతి సత్యవాణి, ట్రెస్మా అధ్యక్షులు ఎస్.ఎన్. రెడ్డి, జనరల్ సెక్రటరీ డాక్టర్ కే. అనిల్ కుమార్, సీనియర్ కరస్పాండెంట్స్ లయన్ బి. వెంకటేశ్వరరావు, నరేంద్రబాబు, ఎస్.ఎన్. రావు, విజయ్, సలీం, రోజీ, ప్రదుమ్న, సురేష్, కమలేష్, రత్నకుమారి, రవీందర్, శైలజ, జితేందర్, సుష్మిత, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అయిల్ ఫామ్ సాగులో మరో ముందడుగు:

### మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్ధిపేట :** అయిల్ ఫామ్ సాగు కు అంతర పంట సాగు ప్రాధాన్యతఅంతర పంట సాగు తో అధిక లాభాలు.అయిల్ ఫామ్ సాగు కు మీరే బ్రాండ్ అంబాసిడర్లు..అనుభవం ఉన్న రైతులు అయిల్ ఫామ్ సాగు పై అవగాహన కల్పించండికోకో, వక్క పంట సాగు ఎంతో మేలు చేస్తుంది.అయిల్ ఫామ్ తోటలో ఆంతర పంట కోకో సాగుకు ఎకరాకు 12వేలు రాయితి.అయిల్ ఫామ్ సాగు చేసిన రైతు లతో టెలికాన్ఫరెన్స్ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.అయిల్ ఫామ్ సాగు లో అంతర్ పంట వేయడం వలన ఎంతో మేలు జరుగుతుందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఇటీవల అశ్వరావు పేట కు వెళ్లి అయిల్ ఫామ్ సాగు లో అంతర్ పంట సాగు అయిన కోకో వక్క పంటలను సందర్శించిన రైతు లతో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడారు. అయిల్ ఫామ్ సాగు చేయడం ఎంతో మేలు జరిగిందని మీరు అయిల్ ఫామ్ సాగు చేసి నాల్గు సంవత్సరాలు గడిచిందని వాటి ఫలితాలు కండ్ల ముందు చూడటం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని అన్నారు కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం ఇంపోర్ట్ డ్యూటీ ని 28% ఉంటే దాన్ని 18% కి తగ్గించింది దీని బీజేపీ ప్రభుత్వం పై పోరాటం చేస్తామన్నారు.

## మియాపూర్‌లో ఘనంగా గురుపూజోత్సవం



**సామాన్యుడి అస్త్రం, మియాపూర్ :** మియాపూర్ డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నారాయణ్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురుపూజోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మండల విద్యాధికారి వెంకటయ్య, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, శేరిలింగంపల్లి మండల ప్రభుత్వ ఉపాధ్యాయులతో కలిసి పాల్గొన్న పి ఏ సి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ జ్యోతి ప్రజ్వలన చేసి, ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, "ప్రపంచంలోనే గొప్ప వృత్తి ఉపాధ్యాయ వృత్తి. గురువుల త్యాగమే సమాజ నిర్మాణానికి పునాది. శేరిలింగంపల్లి ప్రాంతంలోని ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం తన అదృష్టం" అని తెలిపారు. తల్లిదండ్రుల తర్వాత మనకు దిశా నిర్దేశం చేసేది గురువులేనని, వారి ప్రేరణాత్మక సేవా దృక్పథం ప్రజల పట్ల కృతనిశ్చయాన్ని ప్రతిబింబిస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా శంకర్ గౌడ్ నియామకం



**సామాన్యుడి అస్త్రం, హైదరాబాద్ :** హిమాయత్‌నగర్‌లోని టీటీడీ ఆలయానికి కొత్త చైర్మన్‌గా, అలాగే టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా జనసేన పార్టీ తెలంగాణ ఇన్‌ఛార్జ్ శంకర్ గౌడ్ నియమితులయ్యారు. భక్తి, సేవా భావం, రాజకీయ జీవనంలోనూ ప్రజలకు చేరువ కావాలనే తపనతో ముందుకు సాగుతున్న ఆయనకు ఈ పదవి దక్కడం విశేష ప్రాధాన్యత సంతరించుకుంది. టీటీడీ ఆలయం హైదరాబాద్‌లో భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రమై ఉండగా, శంకర్ గౌడ్ నేతృత్వంలో ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు, సేవా కార్యక్రమాలు మరింత బలోపేతం కానున్నాయని భావిస్తున్నారు. భక్తుల అవసరాలను అర్థం చేసుకుని, సేవాధర్మంతో ముందుకు వెళ్లే ఆయన తీరు ఈ నియామకానికి దారితీసిందని సన్నిహితులు పేర్కొంటున్నారు. రాజకీయ రంగంలో సమాజానికి అండగా నిలుస్తూనే, ధార్మిక రంగంలోనూ సేవలందించడానికి శంకర్ గౌడ్ చూపుతున్న అంకితభావం ఆయనకు భక్తుల అభిమానం తెచ్చిపెట్టింది. కొత్తగా దక్కిన ఈ బాధ్యతను ఆయన "భక్తుల సేవలో మరింతగా నన్ను అంకితం చేసుకునే అవకాశం"గా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ నియామకంతో హిమాయత్‌నగర్ టీటీడీ ఆలయం కార్యకలాపాలు మరింత సజావుగా, సేవా దృక్పథంతో ముందుకు సాగుతాయని భక్తులు నమ్ముతున్నారు.

## మీర్ పేటలో షూ షాప్‌లో ఘోర అగ్ని ప్రమాదం.. లక్షల్లో నష్టం

**హైదరాబాద్ :** హైదరాబాద్ మీర్ పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని జిల్లెల్లగూడ మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీశ్రీ ఫుట్‌వేర్ దుకాణంలో గురువారం తెల్లవారుజామున ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. స్వాగత్ గ్రాండ్ బిల్డింగ్ సెల్లర్‌లో ఉన్న ఈ షాప్‌లో షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు చెలరేగినట్టు ప్రాథమిక విచారణలో తేలింది. సుమారు రూ.25 లక్షల విలువైన ఆస్తి నష్టం జరిగిందని అంచనా వేస్తున్నారు.ఉదయం 4:30 గంటల సమయంలో దుకాణం నుంచి మంటలు, పొగలు కనిపించడం స్థానికులు గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. స్థానికు సమాచారం అందుకున్న వెంటనే మీర్ పేట పోలీస్, ఫైర్‌సర్వీస్ సిబ్బంది రెండు అగ్నిమాపక వాహనాలు ఘటనా స్థలానికి చేరుకుని దాదాపు రెండు గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చాయని షాపు యజమాని శ్రీనివాస్ చెప్పారు. అగ్నిమాపక అధికారి రామచంద్రరావు మాట్లాడుతూ..."దుకాణంలో మండే స్వభావం ఉన్న పదార్థాలు అధికంగా ఉండటంతో మంటలు అదుపు చేయడంలో ఆలస్యమైంది. దుర్ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం లేదు" అని తెలిపారు.

## కలెక్టర్ పై ఎంపీ ఆగ్రహం

**అదిలాబాద్ :** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ శ్రీహర్షపై ఫైర్ అయ్యారు. కలెక్టర్ వైఖరిపై అసహనం వ్యక్తం చేశారు. రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రి, ఎయిర్ పోర్ట్ వివరాలు అడిగితే లేవు అనే నిర్లక్ష్యపు సమాధానం ఇవ్వడం,సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తే స్పందించకపోవడం మెసేజ్‌లు చేసిన రిప్లై ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమం ప్రారంభోత్సవం వేళ ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రధాన మంత్రి మాతృవందన పథకం కింద ప్రసూతి ప్రయోజనాలను మహిళలకు వివరించారు. మహిళలు ఈ కార్యక్రమన్నీ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు బాగుంటేనే కుటుంబం బాగుంటుందని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా ప్రజలు,ఆసుపత్రి సిబ్బంది ఆసుపత్రికి అంబులెన్స్ అవసరం ఉందని ఎంపీని కోరారు. దీంతో తప్పకుండా ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా అంబులెన్స్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తర్వాత పక్కనే కొత్తగా నిర్మిస్తున్న ప్రధాన ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు.బిల్డింగ్ పనులు ఎలా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు.త్వరగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ క్రమంలోనే ప్రజా సమస్యలపై సమాచారం అందిస్తే ఎందుకు స్పందించడం లేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను ఎంపీ ప్రశ్నించారు. రామగుండం ఎయిర్ పోర్ట్,ఈఎ ఆస్పత్రి వివరాలు అడిగితే ఎందుకు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ఎంపీ హోదాలోనే వివరాలు అడిగితే ఇవ్వలేదంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ప్రజల ద్వారా ప్రజల కోసం ఎన్నికైన తాను ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రజాసేవ చేసేందుకే ఎంపీగా ఉన్నానని కలెక్టర్ పై మండిపడ్డారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలనేది రిక్వెస్ట్ కాదని కలెక్టర్ గా మీ బాధ్యత అని గుర్తుకు చేశారు. ఎవరైనా ఎంపీ చెప్పిన పనులకు చేయొద్దని నిబంధనలు ఏమైనా పెట్టారా అని కలెక్టర్ ను ప్రశ్నించారు. దీంతో కలెక్టర్ కోయ శ్రీహర్ష కి ఏమి సమాధానం ఇవ్వాలో నోటి నుంచి మాట రాలేదు. వెంటనే అక్కడి నుంచి వెనుతిరిగి వెళ్ళిపోయారు.

## రిసెప్షన్ ఖర్చుతో రైతులకు ఉచిత యూరియా

**హైదరాబాద్ :** మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కుమారుడి వివాహం ఈ మధ్య జరిగింది. వివాహాన్ని సింపుల్‌గా చేసుకున్న ఎమ్మెల్యే పెళ్లి విందును మాత్రం గ్రాండ్‌గా ఇవ్వాలని నిర్ణయించారు. కానీ తన నియోజకవర్గంలో రైతులు పడుతున్న ఇబ్బందులు చూసి కీలక నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఆయన వైరల్‌గా మారారు. ఎమ్మెల్యే కుమారుడి విందుకు అయ్యే ఖర్చును రైతులకు అందజేస్తే ఎలా ఉంటుందని ఆలోచించారు. ప్రస్తుతం ప్రతి ప్రాంతంలో యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగని ఆయనే యూరియా కొని రైతులకు ఇస్తే రాజకీయంగా విమర్శలు ఎదుర్కొనే అవకాశం ఉంది. అందుకే ఆయన ఆ డబ్బులు ప్రభుత్వానికి ఇవ్వాలని భావించారు. అనుకున్నట్టుగానే బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్యమంత్రిని కలిశారు. తన మనసులో మాట చెప్పారు. తన కుమారుడు ప్రసన్నను, కోడలు వెన్నలతో వెళ్లి ముఖ్యమంత్రికి చెక్ అందజేశారు. విందు కోసం రెడీ చేసుకున్న రెండు కోట్ల రూపాయలను రేవంత్ రెడ్డికి ఇచ్చారు.

# రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నిరాధారం.. అవాస్తవం

**న్యూఢిల్లీ:** ఓట్ల చోరీ పేరిట కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ చేసిన సంచలన ఆరోపణలపై కేంద్ర ఎన్నికల స్పందించింది. ఆన్‌లైన్‌లో ఓట్లు ఎవరూ తొలగించలేరని ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. అదే సమయంలో మరోవైపు.. బీజేపీ సైతం ఆయన చేసిన ఆరోపణలపై వ్యంగ్యాస్త్రాలు సంధించింది. రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నిరాధారం.. అవాస్తవం. సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వకుండా ఏ ఒక్కరి ఓటునూ తొలగించడం లేదు అని ఈసీ స్పష్టం చేసింది. అదే సమయంలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓట్ల తొలగింపు ప్రయత్నాలను మాత్రం అంగీకరించింది. "ఆ సమయంలో కర్ణాటకలోని ఆలంద్ శాసనసభ నియోజకవర్గంలో ఓటర్లను తొలగించేందుకు కొన్ని విఫలయత్నాలు జరిగాయి. ఈ విషయంపై దర్యాప్తు చేయడానికి ఎన్నికల సంఘం స్వయంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు జరిపింది" అని పేర్కొంది. మరోవైపు రాహుల్ గాంధీ చేసిన ఓట్ల దొంగతనం.. నకిలీ ఓట్ల చేర్పు ఆరోపణలను బీజేపీ ఖండించింది. ఆయన బాంబు పేలలేదంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించింది. బీజేపీ నేత అనురాగ్ ఠాకూర్ గురువారం మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ భారత్‌ను బంగ్లాదేశ్, నేపాల్ లాంటి పరిస్థితుల్లోకి తీసుకెళ్లాలనుకుంటున్నారు అని మండిపడ్డారు. "ఎన్నికల నిర్వహణ కోసం ఈసీ నిష్పక్షపాతంగా పనిచేస్తోంది. కానీ రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తూ..



ప్రజల్ని తప్పుదారి పట్టిస్తున్నారు. ఆయన నేతృత్వంలో కాంగ్రెస్ సుమారు 90 ఎన్నికల్లో ఓడిపోయింది. ఆ వైరాగ్యంతోనే ఆయన అసత్య ఆరోపణలు చేస్తున్నారు అని ఠాకూర్ విమర్శించారు. హైడ్రోజన్ బాంబ్ పేలుస్తానన్న రాహుల్.. చివరికి పటాకులతోనే సరిపెట్టారు. ఆరోపణలే ఆయన రాజకీయ ఆభరణంగా మారాయి. కోర్టులు క్షమాపణలు కోరడం, మందలించడం ఆయనకు అలవాటైపోయింది అని అనురాగ్ ఠాకూర్ ఎద్దేవా చేశారు.

# 100 శాతం ఆధారాలున్నాయ్

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ఎన్నికల సంఘంపై మరోసారి సంచలన ఆరోపణలకు దిగారు. ఓట్ల దొంగతనం ఒక పథకం ప్రకారమే జరుగుతోందని.. ఆ దొంగలను రక్షించే ప్రయత్నంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఉన్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గురువారం న్యూఢిల్లీలోని ఇందిరా భవన్ ఆడిటోరియంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతాల నుంచి ఓట్లను తొలగించారని.. రాష్ట్రం వెలుపలి నుంచి నకిలీ లాగిన్లు, ఫోన్ నంబర్లను ఉపయోగించి ఓటర్ ఐడీలను తొలగించినట్లు వ్యాఖ్యానించారు. సాఫ్ట్‌వేర్‌ను వినియోగించి కేంద్రీకృత పద్ధతిలో ఈ చర్యలకు పాల్పడినట్లు ఆరోపించారు.

**100 శాతం ఆధారాలున్నాయ్**

ఓట్ల చోరీ గురించి ఈసీ నుంచి మాకు సమాచారం వస్తోంది. చాలా చోట్ల మైనారిటీలు, ఆదివాసీల ఓట్లను తొలగిస్తున్నారు. ఇప్పటికే ఉద్దేశపూర్వకంగానే లక్షల ఓట్లను తొలగించారు. 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లోనూ పెద్ద ఎత్తున ఓట్లు తొలగించారు. కర్ణాటక ఓటర్లకు లింక్ చేసిన ఫోన్ నెంబర్లన్నీ తప్పుడువే. కాంగ్రెస్‌కు బలమున్న ప్రాంతాల్లోనే ఓట్ల తొలగింపు జరిగింది. ఓట్లను తొలగించేందుకు కొందరు వ్యవస్థను హైజాక్ చేస్తున్నారు. ఫేక్ లాగిన్‌తో కాంగ్రెస్ సానుభూతి ఓట్లను తొలగించారు. ఇవన్నీ ఆరోపణలు కాదు..

**పక్కా ఆధారాలతో చెబుతున్నా..**

ఎవరో 6018 ఓట్లను తొలగించడానికి ప్రయత్నించారు.




2023 ఎన్నికల్లో అలంద్‌లో మొత్తం ఎన్ని ఓట్లు తొలగించారో మాకు తెలియదు. ఈ సంఖ్య 6018 కంటే చాలా ఎక్కువ, కానీ 6018 ఓట్లను తొలగిస్తూ ఒకరు చిక్కారు, ఇది యాదృచ్ఛికంగా జరిగింది. అక్కడ బూత్ స్థాయి అధికారి తన మామ ఓటు తొలగించారని చూసి, తన మామ ఓటును ఎవరు తొలగించారో విచారించగా, ఓటు తొలగించిన వ్యక్తి తన పొరుగువాడని తేలింది. అతను తన పొరుగువారిని అడగ్గా, నేను అలా చేయలేదని చెప్పారు. ఓటు తొలగించిన వ్యక్తికి కానీ, ఎవరి ఓటు తీసేశారో వారికి కానీ దీని గురించి తెలియదు. మరెవరో ఈ ప్రక్రియను హైజాక్ చేసి ఓటును తొలగించారు."రాహుల్ గాంధీ కర్ణాటకకు చెందిన కొంతమంది వ్యక్తుల ఉదాహరణ ఇచ్చారు.

**సీఈసీపై సంచలన ఆరోపణలు**

ఎన్నికల సంఘం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నవారిని కాపాడుతోంది. అధికారులకు తెలియకుండా జాబితా నుంచి ఓట్లు ఎలా పోతాయి?. కేవలం కాంగ్రెస్ ఓటర్లే టార్గెట్‌గా ఇదంతా నడుస్తోంది. కర్ణాటక సీఐడీ ఓట్ల తొలగింపు వివరాలు 18సార్లు అడిగినా ఈసీ స్పందించడం లేదు. మాకు ఓట్ల తొలగింపు ఐడీల వివరాలు, ఓటీపీలు కావాలి. వారం లోగా సీఐడీ అడిగిన వివరాలు అందించాలి.

**ఓట్ల దొంగలను రక్షిస్తూ..**

కర్ణాటక అలంద్‌లో గోదాబాయ్ పేరుతో 18 ఓట్లు తొలగించారు . మహారాష్ట్ర రాజురా నియోజకవర్గంలో 6,851 ఫేక్ ఓట్లు కలిపారు. కర్ణాటక, యూపీ, మహారాష్ట్ర, హర్యానాలో ఒకే రీతిలో ఓట్ల తొలగింపు జరిగింది. సెంట్రలైజ్డ్ వ్యవస్థ ద్వారా పథకం ప్రకారం రాష్ట్ర ఎన్నికల్లో ఓట్లు డిలీట్ చేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే వ్యవస్థ ఆ పని చేయడం లేదు. ఓట్ల దొంగలను సీఈసీ రక్షిస్తోంది. అందుకే ప్రతిపక్ష నేతగా నేను ప్రజల ముందు ఉంచుతున్నా ఓటు చోరీ అనేది ప్రజాస్వామ్యంపై అణుబాంబ్ లాంటిది. కానీ ఇప్పుడు హైడ్రోజన్ బాంబ్ పేలబోతోంది. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నవాళ్లను ఈసీ కాపాడుతోంది. ఓట్లు చోరీ చేస్తున్న వారిని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రక్షిస్తున్నారు. అన్నింటికీ మా దగ్గర ఆధారాలున్నాయ్. ఎన్నికల వ్యవస్థలో అక్రమాలను కోర్టులు పరిశీలించాలి. ఓట్ల చోరీపై న్యాయ వ్యవస్థ దృష్టి సారించాలి అని రాహుల్ గాంధీ కోరారు. ఈ క్రమంలో ఆధారాల పేరిట పలువురు ఓటర్లతో మాట్లాడించిన ఆయన, ఓట్ల అవకతవకల పేరిట జరిగిన అంశాలనూ మీడియా ముందు ప్రవేశపెట్టారు.

# అఫ్గాన్ ఉగ్రస్థావరంగా మారకూడదు

**ఇంటర్నెట్‌డెస్క్:** లష్కరే తయ్యిబా, జైషే మహమ్మద్ సహా ఐరాస ప్రకటిత ఉగ్రసంస్థలు అఫ్గానిస్థాన్‌లో కార్యకలాపాలు సాగించకుండా చూడాలని ప్రపంచ దేశాలకు భారత్ పిలుపునిచ్చింది. ఆ దేశంలో భద్రతా పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నట్లు ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ వెల్లడించారు. అఫ్గానిస్థాన్‌పై ఐరాస భద్రతామండలిలో జరిగిన సమావేశం సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత్-అఫ్గాన్ మధ్య సాంస్కృతిక బంధం ఉంది. ఘర్షణలతో దెబ్బతిన్న దేశంలో శాంతి, స్థిరత్వానికి కృషి చేసే విషయంలో భారత ప్రభుత్వం ఆసక్తిగా ఉంది. అఫ్గాన్‌కు సంబంధించిన కీలక అంశాలపై అంతర్జాయంగా, ప్రాంతీయంగా ఏకాభిప్రాయం, సహకారం ఉండాల్సిన అవసరం ఉందని భావిస్తున్నాం. ఆ దిశగా మా ప్రయత్నాలు అంతర్జాతీయ వేదికలపై ప్రతిబింబిస్తున్నాయి" అని హరీశ్ పేర్కొన్నారు. అలాగే అఫ్గాన్ తాత్కాలిక విదేశాంగ మంత్రితో మన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ రెండుసార్లు చర్చలు జరిపిన విషయాన్ని గుర్తుచేశారు. ఇదిలా ఉంటే.. ఏప్రిల్



22న జరిగిన పహల్గాం ఉగ్రదాడిని ఆ దేశం తీవ్రంగా ఖండించిన సంగతి తెలిసిందే.

**పాక్-సౌదీ రక్షణ ఒప్పందం.. భారత్ స్పందన ఇదే**

అఫ్గాన్‌లో ఇటీవల భారీ భూకంపం సంభవించింది. ప్రకృతి విపత్తులు, పేదరికం, వ్యాధులు, ఆహార కొరత వంటి సమస్యలతో బాధపడుతోన్న అక్కడి ప్రజలకు సాయం అందించాల్సిన సమయం ఆసన్నమైందని హరీశ్ అన్నారు. ఇటీవలి భూకంపం తర్వాత తక్షణమే స్పందించిన దేశాల్లో భారత్ కూడా ఉంది. ఆహారంతో ఔషధాలు, దుప్పట్లు, జనరేటర్లు, టెంట్లు వంటివాటిని పంపించింది. రానున్న రోజుల్లో ఆ దేశానికి మన నుంచి మరింత సాయం అందనుందని హరీశ్ చెప్పారు. తమ సైన్యంపై దాడులు చేస్తున్న బలోచ్ లిబరేషన్ ఆర్మీ దాని అనుబంధ మజీద్ బ్రిగేడ్‌లపై పాకిస్థాన్ చర్యలను తీవ్రం చేసింది. ఆ రెండింటిని ఉగ్రసంస్థలుగా ప్రకటించాలని ప్రతిపాదించింది. దీనికి చైనా కూడా వంతపాడటం గమనార్హం. పాక్ రాయబారి అసిమ్ ఇఫ్తికార్ అహ్మద్ మాట్లాడుతూ.. ఐఎస్ఐఎల్-కె, అల్‌ఖైదా, తెహ్రిక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్, బలోచ్ దాని అనుబంధ మజీద్ బ్రిగేడ్ వంటి ఉగ్రవాద సంస్థలు అఫ్గాన్ కేంద్రంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. అక్కడ దాదాపు 60కి పైగా ఉగ్రవాద శిబిరాలు సీమాంతర దాడులకు పాల్పడుతున్నాయని తెలిపారు. కాగా.. బీఎల్ఏ, మజీద్ బ్రిగేడ్‌లను అమెరికా ఇప్పటికే విదేశీ ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది.

## నేపాల్‌లో శాంతి స్థాపనకు అండగా ఉంటాం

**ఇంటర్నెట్‌డెస్క్:** సోషల్ మీడియాపై నిషేధం, అవినీతి వ్యతిరేక నిరసనలతో కొన్ని రోజుల క్రితం అట్టుడికిన నేపాల్‌లో పరిస్థితులు కుదుటపడ్డాయి. ఈ క్రమంలో ఆ దేశంలో శాంతి స్థాపనకు భారత్ అండగా ఉంటుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. తాత్కాలిక ప్రభుత్వ ప్రధానిగా ఇటీవల బాధ్యతలు తీసుకున్న మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీలా



కార్కీతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణకు సంబంధించిన విషయాలను మోదీ ఎక్స్‌లో పంచుకున్నారు. సుశీలా కార్కీతో అద్భుతమైన సంభాషణ జరిగిందని పేర్కొన్నారు. నిరసనల్లో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాపం వ్యక్తం చేసినట్లు తెలిపారు. శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు ఆమె చేసే ప్రయత్నాలకు భారత మద్దతును పునరుద్ఘాటించినట్లు మోదీ వెల్లడించారు. సామాజిక మాధ్యమాల నిషేధంతో మొదలై.. అవినీతికి వ్యతిరేక ఉద్యమంగా మారిన నేపాల్ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. దీంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే సుశీలా కార్కీని తాత్కాలిక ప్రధానిగా జెన్-జీ ఎంపిక చేసింది. గత శుక్రవారం ఆమె ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. కార్కీ సిఫార్సు మేరకు దేశ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ పార్లమెంటును రద్దు చేశారు. 2026 మార్చి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు.

## రెండు నెలల్లో సుంకాల సమస్యకు పరిష్కారం

**చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ నాగేశ్వరన్ ఆశాభావం!**

భారత్-అమెరికా మధ్య సుంకాల వివాదం రాబోయే రెండు నెలల్లో పరిష్కారమవుతుందని చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ వీ అనంత నాగేశ్వరన్ విశ్వాసం వ్యక్తం చేశారు. భారత్‌పై విధించిన సుంకాలను అమెరికా ఉపసంహరించుకునే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎగుమతిదారులకు ఊరట కలిగించేలా పరస్పర సుంకాలను 25శాతం నుంచి దాదాపు



15శాతానికి తగ్గించేందుకు చర్చలు జరుగుతున్నాయని నాగేశ్వరన్ తెలిపారు. కోల్‌కతాలో మర్చంట్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ నిర్వహించిన కార్యక్రమంలో సీఈఏ ఈ వ్యాఖ్యలు చేశారు. తనకు సమాచారం ఏదీ లేదని.. ఇది తన వ్యక్తిగత అభిప్రాయ మన్నారు. రాబోయే రెండు నెలల్లో సుంకాలకు పరిష్కారం లభిస్తుందన్నారు. యూఎస్ విధించిన సుంకాలకు పరిష్కారం దొరికే అవకాశం ఉందని.. ఈ దిశగా రెండు ప్రభుత్వాల మధ్య చర్చలు జరుగుతున్నాయన్నారు. సుంకాలు 10శాతం, 15శాతానికి పరిమితమయ్యే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం భారత్ ఎగుమతుల విలువ 850 బిలియన్ డాలర్లు ఉండగా.. రాబోయే రోజుల్లో ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని.. జీడీపీల్లో ఎగుమతుల వాటా 25శాతంగా ఉందన్నారు. ఇది ఆరోగ్యకరమైన ఆర్థిక వ్యవస్థను సూచిస్తోందని నాగేశ్వరన్ తెలిపారు. అయితే, ఇటీవల అమెరికా భారత్ ఎగుమతులపై 50శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే.

## దిశాపటాని ఇంటిపై కాల్పులు జరిపిన గ్యాంగ్ ఎన్ కౌంటర్

**లక్నో :** బాలీవుడ్ హీరోయిన్ దిశా పటానికి సొంత ఊరు అయిన బరేలీలోని వారి ఇంటిపై కాల్పులు జరిపిన ఇద్దరు నిందితుల్ని పోలీసులు ఎన్ కౌంటర్ లో చంపేశారు. తామే కాల్పులు జరిపామని గోల్డీ బ్రార్ గ్యాంగ్ ప్రకటించుకుంది. యూపీ సీఎం ఆదిత్యనాథ్ ఈ ఘటనను సీరియస్ గా తీసుకున్నారు. నిందితుల్ని వదిలి పెట్టబోమని దిశాపటాని తండ్రి కి ఫోన్ చేసి మరీ స్వయంగా హామీ ఇచ్చారు. ఆయన హామీ ఇచ్చిన రెండు రోజుల్లోనే నిందితులు ఎన్ కౌంటర్ అయ్యారు. బాలీవుడ్ నటి దిశా పటాని తల్లిదండ్రుల నివాసం ముందు జరిగిన కాల్పుల ఘటనలో నిందితులు పోలీసులతో ఎదురుకాల్పుల్లో చనిపోయారు. ఉత్తరప్రదేశ్ పోలీసులు గాజియాబాద్‌లో రవీంద్ర అలియాస్ కుల్లు , అరుణ్ ఉన్నట్లుగా గుర్తించారు. వారిని పట్టుకునేందుకు వెళ్లారు. అయితే వారిద్దరూ కాల్పులు జరిపి తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఎదురు కాల్పులు జరిపి వారిని పట్టుకున్నారు.కానీ బుల్లెట్ గాయాలతో వారు చనిపోయారు. ఈ ఇద్దరు గోల్డీ బ్రార్ , రోహిత్ గోదారా గ్యాంగ్‌కు చెందినవారిగా తేలింది. శుక్రవారం అర్ధరాత్రి సుమారు మూడున్నర గంటలకు బరేల్లీలోని సివిల్ లైన్స్‌లో దిశా పటాని తల్లిదండ్రుల ఇల్లు ముందు ఇద్దరు బైక్ రైడర్లు దిశా పటాని ఇంటికి వచ్చారు. కుక్క వారిని చూసి అరవడంతో రిటైర్డ్ ఆూఖ అయిన దిశా పటాని తండ్రి జగదీష్ పటాని బాల్కనీకి వచ్చారు. వారిని ప్రశ్నించగా, ఒక నిందితుడు "కిల్ హిం" అని చెప్పి, విదేశీ తయారీ గన్‌తో 7 రౌండ్లు కాల్పులు జరిపారు. ఇందులో రెండు ఏరియల్ షాట్స్. జగదీష్ పోలీసు కావడంతో పిల్లర్ వెనుక దాక్కుని తప్పించుకున్నారు. ఇంట్లో జగదీష్, తల్లి పద్మ, సోదరి ఖుష్బూ, సోదరుడు సూర్యాంశ్ ఉన్నారు. దిశా ఆ సమయంలో ముంబైలో ఉన్నారు. ఎవరూ గాయపడలేదు. ఘటన తర్వాత కెనడాలో దాగి ఉన్న గ్యాంగ్‌స్టర్, రోహిత్ గోదారా గ్యాంగ్ సోషల్ మీడియాలో తమ పనేనని ప్రకటించుకుంది. "జస్ట్ ట్రైలర్" అని హెచ్చరించారు. జగదీష్ పటాని ఫిర్యాదు మేరకు బరేల్లీ పోలీస్ ఈఎఫ్ఐ నమోదు చేశారు. 5 టీమ్స్ ఏర్పాటు చేసి, అఱుఎ ఫుటేజ్ స్కాన్ చేశారు. నిందితుల్ని గుర్తించి.. పట్టుకునేందుకు ప్రయత్నించడంతో ఎన్ కౌంటర్ జరిగింది.

## విపక్షాలకు అవకాశమిస్తే.. చొరబాటుదారులతో బిహార్ నిండిపోతుంది



**ఇంటర్నెట్ డెస్క్:** ఓట్ల చోరీ అంటూ 'ఇండియా' కూటమి తప్పుడు ఆరోపణలు చేస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శించారు. భాజపా అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను తొలగిస్తుందని గతంలో ఇదే తరహా దుష్ప్రచారం చేసిందన్నారు. బిహార్‌లోని డెహరీ ఆన్ సోన్‌లో పార్టీ శ్రేణులతో సమావేశమైన సందర్భంగా ఆయన ఈ మేరకు మాట్లాడారు. బంగ్లాదేశీ చొరబాటుదారులను రక్షించడమే లక్ష్యంగా రాష్ట్రంలో ఇటీవల రాహుల్ గాంధీ యాత్ర నిర్వహించారని ఆరోపించారు. ఒకవేళ ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే.. రాష్ట్రమంతా చొరబాటుదారులతో నిండిపోతుందని వ్యాఖ్యానించారు. "బంగ్లాదేశ్ నుంచి వచ్చిన చొరబాటుదారులను రక్షించడమే రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర' ప్రధాన ఉద్దేశం. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ తిరుగుతూ.. 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే బిహార్ చొరబాటుదారులతో నిండిపోతుందని చెప్పండి. అదేవిధంగా 'ఓట్ల చోరీ' అంటూ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను రద్దు చేయడానికి భాజపా యత్నిస్తుందని గతంలో ఇదే తరహా ఆరోపణలు చేశారు. కానీ.. అలాంటిదేమీ జరగలేదు కదా" అని కాషాయ శ్రేణులను ఉద్దేశించి అమిత్ షా పేర్కొన్నారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు అమిత్ షా ఈ పర్యటన చేపట్టారు. మగధ-శాహాబాద్ ప్రాంతంలోని 10 జిల్లాల నేతలతో సమావేశమయ్యారు. 2020 అసెంబ్లీ ఎన్నికలు, గత ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడ ఎన్డీయే పనితీరు అంతంతమాత్రంగానే ఉండటంతో ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. అంతకుముందు సీఎం నీతీశ్ కుమార్ పాట్నాలో అమిత్ షాను కలిశారు. తాను ఎన్డీయేలోనే ఉంటానని ఇటీవల ప్రధాని మోదీ సమక్షంలో నీతీశ్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

## పాక్-సౌదీ రక్షణ ఒప్పందంపై భారత్ స్పందన ఇదే..



**న్యూఢిల్లీ:** పాకిస్తాన్- సౌదీ అరేబియా మధ్య వ్యూహాత్మక రక్షణ ఒప్పందం కుదరడంపై భారత్ స్పందించింది. ఆ ఇరు దేశాల ఒప్పందంలో వివరాల ప్రకారం.. ఇరు దేశాలలోని ఎవరిపైన దాడి జరిగినా.. అది ఇరు పక్షాలపైన జరిగిన దాడిగానే పరిగణిస్తారు. అప్పుడు ఆ ఇరు పక్షాలు సమానంగా ప్రత్యర్థితో పోరాడుతాయని పేర్కొన్నారు. దీనిపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. ఆ ఒప్పందపు పరిణామాలను అర్థం చేసుకునేందుకు అధ్యయనం చేస్తామని వెల్లడించింది. 'సౌదీ అరేబియా- పాకిస్తాన్ మధ్య కుదిరిన పరస్పర వ్యూహాత్మక రక్షణ ఒప్పందంపై సంతకం చేసినట్లు వచ్చిన నివేదికలను చూశాం. రెండు దేశాల మధ్య కుదిరిన దీర్ఘకాలిక ఒప్పందాన్ని అధికారికం చేసే పరిణామ ప్రక్రియ పరిశీలనలో ఉందని భారత ప్రభుత్వానికి తెలుసు. మన జాతీయ భద్రతతో పాటు ప్రాంతీయ, ప్రపంచ స్థిరత్వంపై ఈ పరిణామం వలన వచ్చే చిక్కులపై అధ్యయనం చేస్తాం. భారతదేశ జాతీయ ప్రయోజనాలను కాపాడేందుకు, అన్ని రంగాలలో సమగ్ర జాతీయ భద్రతను నిర్ధారించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది' అని మీడియా ప్రశ్నకు సమాధానంగా విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. సౌదీ క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు పాకిస్తాన్ ప్రధాని.. రియాద్‌ను సందర్శించారు అక్కడి అల్-యమామా ప్యాలెస్‌లో సౌదీ యువరాజు షరీఫ్‌ను కలిశారు. సౌదీ అరేబియా - పాకిస్తాన్ మధ్య పరస్పర రక్షణ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం, రెండు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని అభివృద్ధి చేయడం, ఏదైనా దురాక్రమణకు వ్యతిరేకంగా ఉమ్మడి పోరాటాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుందని ఒప్పందపు ప్రకటన వెల్లడించింది. పహల్గామ్ ఉగ్రదాడి.. భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తర్వాత.. పాక్- సౌదీల మధ్య కుదిరిన ఈ ఒప్పందం కీలకమైనదిగా భావిస్తున్నారు.

# త్రిముఖ పోరులో గెలుపు ఎవరిది

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ లో తీన్మార్ వార్ లోడింగ్ అవుతోంది. బైపోల్ చుట్టూ క్రమంగా మ్యాటర్ వేడెక్కుతోంది. డిసెంబర్ లోగా ఎన్నిక జరగాల్సి ఉండడంతో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అలర్ట్ అవుతున్నాయి. క్యాడర్ ను రెడీ చేస్తున్నాయి. రివ్యూలతో స్పీడ్ పెంచేస్తున్నాయ్. మాగంటి మరణంతో వస్తున్న ఈ బైపోల్ పొలిటికల్ గా ఉత్కంఠ పెంచుతోంది. గతంలో మునుగోడు బైపోల్ కు ఏమాత్రం తగ్గకుండా పాలిటిక్స్‌లోడ్ అవుతున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీకి ప్రతిష్టాత్మకం. జూబ్లీహిల్స్ బైపోల్ కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ 3 పార్టీలతు చాలా ప్రతిష్ఠాత్మకంగా మారిపోయింది. ప్రజల్లో పట్టు పెరిగిందని నిరూపించుకోవడం కాంగ్రెస్ కు ముఖ్యం. మొన్న కంటోన్మెంట్ పోయింది.. ఇప్పుడు జూబ్లీహిల్స్ కూడా పోతే పార్టీ పరిస్థితి పూర్తిగా దిగజారిపోతుందన్న భయం బీఆర్ఎస్ ది. ఇక్కడ గెలవకపోతే పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన వైబ్రేషన్ కంటిన్యూ చేయడం కష్టమని బీజేపీ అనుకుంటోంది. పైగా వచ్చేది గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎలక్షన్స్. గ్రేటర్ పరిధిలో బీజేపీ క్రమంగా పుంజుకుంటోంది. ఇక్కడ గెలుపు ఆ పార్టీకే కాదు.. మిగితా పార్టీలకూ చాలా కీలకం. అందుకే జూబ్లీహిల్స్ లో పొలిటికల్ గేమ్ షురూ కాబోతోంది. దసరా తర్వాత రిలీజ్. జూబ్లీహిల్స్ బస్తీలన్నీ మార్మోగిపోవాల్సిందంతే. ముఖ్యమైన లీడర్లంతా జూబ్లీహిల్స్ లోనే మకాం వేసేలా స్కెచ్చులు రెడీ అవుతున్నాయ్. సో ఎప్పుడూ లేనంత పొలిటికల్ హీట్ ఖాయమైపోయింది. మరి జూబ్లీహిల్స్ జనం పల్స్ ఎటువైపు? జూబ్లీహిల్స్ బైపోల్ గెలుపు కోసం ఏ పార్టీ వ్యూహం ఎలా ఉంది? ఏ పార్టీకి గెలుపు అవకాశాలు ఎక్కువున్నాయ్? ఇప్పుడు వన్ బై వన్ డీ కోడ్ చేద్దాం. అసలు బలమైన అభ్యర్థుల వేట ముగిసిందా? బస్తీమే సవాల్ అంటారా? ముఖ్యమైన లీడర్లంతా జూబ్లీహిల్స్ ప్రచారంలో దిగాల్సిందేనా? అంటే అవునన్న సమాధానమే వస్తోంది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పొలిటికల్ స్కెచ్ లు ఎలా ఉన్నాయ్? గతంలో కంటోన్మెంట్ బైపోల్ లో బీఆర్ఎస్ సిట్టింగ్ సీటు గెలిచి సత్తా చాటింది. అక్కడ శ్రీగణేష్ ఎమ్మెల్యేగా గెలిచారు. ఇప్పుడు కూడా సేమ్ సిచ్యువేషన్. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ గెలిచిన స్థానం. మాగంటి గోపీనాథ్ మరణంతో బైపోల్ వస్తోంది. మరి అక్కడ కూడా పాగా వేసేలా కథ మార్చాలనుకుంటోంది. నిజానికి బైపోల్స్ లో సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీకి సహజంగానే ఎడ్జ్ ఉంటుంది. ఆ అనుకూలతను పార్టీ విజయం దిశగా మలచుకోవాలనుకుంటోంది. డివిజన్ల ఇన్‌ఛార్జిల మీటింగ్‌లో దిశానిర్దేశం. జూబ్లీహిల్స్ బైపోల్ కోసం ముగ్గురు మంత్రులు, అన్ని కార్పొరేషన్ల ఛైర్మన్లను కాంగ్రెస్ రంగంలోకి దింపింది. తుమ్మల, పొన్నం, వివేక్ ముగ్గురు మంత్రులకు ప్రచార వ్యూహాలు, నియోజకవర్గంలో గెలుపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికే జూబ్లీహిల్స్ బైపోల్ కోసం సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌లు రివ్యూ చేశారు. కీలక ఆదేశాలు జారీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా నియోజకవర్గ పరిధిలోని డివిజన్ల ఇన్‌ఛార్జిలతో సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరనే విషయం పార్టీ అధిష్టానం చూసుకుంటుందని, అయితే పార్టీ గెలుపుకోసం పనిచేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పోలింగ్ బూత్ ల వారీగా ప్రచార ప్రణాళికలను రెడీ చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న భరోసా కల్పించాలన్నారు. సో కాంగ్రెస్ నుంచి ముగ్గురు నలుగురి పేర్లు వినిపిస్తున్నా నవీన్ యాదవ్ వైపే మొగ్గ చూపుతున్నట్లుగా తెలిసింది. ప్రజల్లో సానుకూలత నిరూపించుకునే టైం. తెలంగాణ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తమ పాలనపై ప్రజల్లో సానుకూలత ఉందని నిరూపించుకోవడానికి జూబ్లీహిల్స్ బైపోల్ గెలుపు చాలా కీలకం. తాము ఈ 20 నెలల్లో చేసిన కార్యక్రమాలు ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్న సంకేతాలు రుజువు చేసుకోవాలంటే ఇక్కడ విక్టరీ ఇంపార్టెంట్ గా మారింది. దీంతో రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలపై పాజిటివ్ వైబ్ క్రియేట్ చేయవచ్చని భావిస్తోంది హస్తం పార్టీ. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలో కాంగ్రెస్ ఖాతా తెరవలేకపోయింది. దీంతో బైపోల్స్ లో పట్టు సాధించి గ్రేటర్ పోల్స్ లో సత్తా చాటాలనుకుంటోంది. ప్రతి డివిజన్‌కు రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్ల ఛైర్మన్‌లను నియమించారు. పైగా ముగ్గురు మంత్రులు పొన్నం, తుమ్మల, వివేక్‌లతో సమన్వయం చేసుకోవడం, రెగ్యులర్ గా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సీఎం సూచించారు. ఇన్‌ఛార్జుల నుంచి వివరాలు అడిగిన సీఎం. ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటించిన ఇన్‌ఛార్జులను సీఎం రేవంత్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రచారంలో ఏమైనా లోపాలుంటే మార్పులు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇప్పటికే జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని పేదల్లో చాలా మందికి వైట్ రేషన్ కార్డులు కూడా ఇచ్చేశారు. పెండింగ్ రేషన్ కార్డుల్ని కూడా త్వరలో క్లియర్ చేసేలా చూసుకుంటున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి. అటు బీఆర్ఎస్ కు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక గెలుపు ఇంపార్టెంట్ గా మారింది. నిజానికి సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఎవరైనా చనిపోతే వారి కుటుంబ సభ్యుల్నే ఏకగ్రీవం చేసే సంప్రదాయం గతంలో ఉండేది. కానీ కేసీఆర్ వచ్చాక.. అలాంటి సంప్రదాయానికి చెక్ పెట్టారు. గతంలో అభ్యర్థిని పెట్టారు. దీంతో ఇప్పుడు బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే చనిపోయినా.. మిగితా పార్టీలు పోటీ పెడుతున్నాయి. తాజాగా జూబ్లీహిల్స్ లో అభ్యర్థిని బీఆర్ఎస్ ప్రకటిం చకపోయినా మాగంటి గోపీనాథ్ భార్య పేరునే పరిశీలిస్తున్నారంటున్నారు. మాగంటి కుమార్తెలు నియోజకవర్గంలో ఇప్పటికే అందరినీ కలుస్తున్నారు. ఇప్పటికే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, కంటోన్మెట్ ఉప ఎన్నికలో సిట్టింగ్ స్థానాన్ని చేజార్చుకోవడం, లోక్‌సభ ఎన్నికల్లో ఖాతా తెరవకపోవడం బీఆర్ఎస్‌కు ఇబ్బందికరంగా మారింది. మరోవైపు ఇటీవల కవిత సస్పెన్షన్ వ్యవహారం కూడా తీవ్ర దుమారం రేపింది. బీఆర్ఎస్ లో అవినీతి వ్యవహారాలపై ఆమె మాట్లాడడంతో పార్టీ ప్రతిష్ఠ మసకబారుతున్న పరిస్థితి. ఈ క్రమంలోనే వస్తున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిచి సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవడం గులాబీ పార్టీకి చాలా కీలకంగా మారింది. కొన్ని సర్వేల్లో తమకే అనుకూలంగా రిజల్ట్ వస్తోందని ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ ప్రచారాలు చేసుకుంటోంది. జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యంగా బీజేపీ అడుగులు. ఇక బీజేపీ కూడా జూబ్లీహిల్స్ లో గెలవాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 8 ఎంపీ సీట్లు సాధించడం ఆ పార్టీకి కొత్త జోష్ తెచ్చింది. ఈ ఊపును కొనసాగించడం కమలం పార్టీ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. ఇటీవలే తెలంగాణ బీజేపీ అధ్యక్ష పగ్గాలు చేపట్టిన ఎన్ రామచందర్‌రావుకు ఈ ఎన్నికలు తొలి సవాల్ గా మారబోతున్నాయి. పార్టీ అభ్యర్థి విజయంతో విక్టరీ షురూ చేయాలన్న టార్గెట్ తో ఉన్నారు. అయితే అభ్యర్థి ఎంపిక విషయంలో, ప్రచార సన్నాహక సమావేశాల్లో పార్టీ కాస్త స్లోడౌన్ అయినట్లుగా కనిపిస్తోంది



# తీన్మార్ పార్టీకి స్పేస్ ఉందా

**హైదరాబాద్ :** ఇప్పట్లో తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల మినహా చెప్పుకునే స్థాయిలో ఎలక్షన్స్ లేవు. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో కొత్త రాజకీయ పార్టీల ఏర్పాటు అనేది దాదాపు కష్టమనే చెప్పాలి. కానీ తెలంగాణలో ఇప్పుడు ఎన్నికలకు ముందు ఉన్నట్టుగా వాతావరణం ఉంది. పైగా నాయకులు పోటా పోటీగా రాజకీయ పార్టీలను ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ అయిన కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ క్షేత్రాన్ని ఏర్పాటు చేస్తారని వార్తలు వచ్చాయి. అయితే ఇంతవరకు ఆ పార్టీ విషయంలో క్లారిటీ రాలేదు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ అయిన తీన్మార్ మల్లన్న కొత్త రాజకీయ క్షేత్రాన్ని ఏర్పాటు చేస్తానని కొంతకాలంగా అంటున్నారు. చివరికి ఆ మాట నిలబెట్టుకున్నారు.కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా గెలిచిన ఆయన కొంతకాలంగా పార్టీ వ్యవహార శైలి పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కుల గణన విషయంలో అధికార పార్టీని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ఓ సామాజిక వర్గాన్ని తీవ్రంగా విమర్శించారు. ఆయన వ్యవహార శైలి పట్ల ఆగ్రహం గా ఉన్న కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సస్పెండ్ చేసింది. పార్టీ నుంచి బయటికి వచ్చిన తర్వాత తీన్మార్ మల్లన్న అనేక రకాలుగా తన రాజకీయ క్షేత్రాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ప్రయత్నాలు చేశారు. చివరికి రాజకీయ పార్టీని ప్రకటించారు. దానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీగా పేరు పెట్టారు. బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా తన పార్టీ ఉంటుందని తీన్మార్ మల్లన్న ప్రకటించారు. భారీగా వచ్చిన కార్యకర్తలను ఉద్దేశించి తాజ్ బంజారా హోటల్లో తన పార్టీ పేరును ప్రకటించారు



తీన్మార్ మల్లన్న.తీన్మార్ మల్లన్న రాజకీయ పార్టీ పెట్టడం ఆశ్చర్యం కాకపోయినప్పటికీ.. ఆయన ఎంతవరకు ఈ పార్టీని నడపగలుగుతారు.. ఎంతవరకు నిలబడగలుగుతారు అనేది ఇక్కడ ప్రధాన ప్రశ్న. ఎందుకంటే తీన్మార్ మల్లన్న రాజకీయ ప్రయాణం స్థిరంగా లేదు. మొదట్లో ఆయన బిజెపిలో చేరారు. ఆ తర్వాత కొద్ది రోజులకే బయటికి వచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అందులో కూడా ఇమడ లేకపోయారు. బిజెపిలో చేరే ముందు ఆయన మీద కేసులు ఉండేవి. బిజెపిలో చేరిన తర్వాత బయటికి రాగలిగారు. అలాగని బిజెపిలో కూడా ఆయన స్థిరంగా ఉండలేకపోయారు. కొంతకాలానికే మళ్లీ కాంగ్రెస్లోకి వెళ్లిపోయారు. ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత ఆయన తన నిరసన స్వరాన్ని వినిపించడం మొదలుపెట్టారు. ఇలా రెండు ప్రధాన పార్టీల నుంచి త్వరగా నే బయటికి వచ్చిన ఆయన కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయడం ఒక రకంగా సంచలనమే అయినప్పటికీ.. దానిని ఎంతవరకు నిలుపుకుంటారనేది ఇప్పుడు ప్రధాన ప్రశ్న.

## సిటీలో కేబుల్ కష్టాలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో నెల రోజులుగా ఇంటర్నెట్, కేబుల్, టెలిఫోన్ సేవలు తీవ్ర అంతరాయాన్ని ఎదుర్కొంటున్నాయి. విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుల్స్‌ను అధికారులు కత్తిరించడంతో ఈ సమస్య తలెత్తింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో వేలాడే తీగలను తొలగించాలనే ఉద్దేశంతో తీసుకున్న చర్యలు, ప్రజల రోజువారీ జీవనాన్ని దెబ్బతీస్తున్నాయి. ఈ నిర్ణయం వల్ల సచివాలయం వంటి కీలక సంస్థల నుంచి సామాన్య పౌరుల వరకు అందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.విద్యుత్ స్తంభాలపై సుమారు 2 వేల కిలోమీటర్ల పొడవైన ఇంటర్నెట్, కేబుల్ టీవీ, మరియు టెలిఫోన్ కేబుల్స్ ఉన్నాయి. ఈ కేబుల్స్ నగర జీవనానికి అత్యవసరమైనవి. అయితే, వేలాడే తీగలు వాహనాలకు ఇబ్బంది కలిగిస్తున్నాయని, ఇటీవల రామాంతాపూర్‌లో జరిగిన ప్రమాదం వంటి సంఘటనలు జరుగుతున్నాయని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. దీని పరిష్కారంగా, కోర్టు ఆదేశాలతో అధికారులు కేబుల్స్‌ను తొలగిస్తున్నారు. కానీ, ఈ చర్యలు సమస్యను పరిష్కరించడానికి బదులు, సచివాలయం వంటి కీలక ప్రాంతాల్లో సేవల నిలిచిపోవడానికి దారితీశాయి. వర్క్ ఫ్రం హోం ఉద్యోగులు, చిన్న వ్యాపారులు, మరియు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.హైకోర్టు ఆదేశాలను అమలు చేసే క్రమంలో అధికారులు తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. కేబుల్స్‌ను నిర్వహించే ఆపరేటర్లు లేదా ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లపై చర్యలు తీసుకోవడానికి బదులు, అధికారులు కేబుల్స్‌ను నేరుగా కత్తిరించడం ద్వారా ప్రజలకు సేవలను ఆపేస్తున్నారు. ఇది ప్రజల రోజువారీ జీవనాన్ని దెబ్బతీస్తోంది. టీవీ ప్రసారాలు నిలిచిపోవడం, ఫోన్ సేవలు అందుబాటులో లేకపోవడం, మరియు ఆన్‌లైన్ తరగతులకు అంతరాయం కలగడం వంటి సమస్యలు తలెత్తాయి. ఈ చర్యలు చిన్న వ్యాపారాలను మూతపడే పరిస్థితికి తీసుకొస్తున్నాయి.ఇంటర్నెట్, టెలికమ్యూనికేషన్ సేవలు నీటి, విద్యుత్ వంటి ప్రాథమిక అవసరాలుగా మారాయి. చట్టప్రకారం, బిల్లులు చెల్లించే ప్రజలకు ఈ సేవలు అందించడం సర్వీస్ ప్రొవైడర్ల బాధ్యత. అయితే, అధికారుల నిర్ణయాలు ఈ ప్రాథమిక హక్కును ఉల్లంఘిస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. గతంలో సుప్రీం కోర్టు కూడా ఇంటర్నెట్ సేవలను అంతరాయం కలిగించడం ప్రజల హక్కుల ఉల్లంఘనగా పరిగణించింది. అయినప్పటికీ, హైదరాబాద్‌లో ఈ సమస్యకు పరిష్కారం కనిపించడం లేదు.

## బతుకమ్మ, దసరాకు ప్రత్యేక బస్సులు

-మొదటిపేజీ తరువాయి

ఉండే అవకాశముండటంతో ఆ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచనుంది. అలాగే, తిరుగు ప్రయాణానికి సంబంధించి అక్టోబర్ 5, 6వ తేదిల్లోనూ రద్దీకి అనుగుణంగా బస్సులను సంస్థ ఏర్పాటు చేయనుంది. ఈ సందర్భంగా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ .. బతుకమ్మ, దసరా పండుగల దృష్ట్యా ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడానికి సంస్థ సంసిద్ధంగా ఉంది. గత దసరా కంటే ఈ సారి అదనంగా 617 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశాం. రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక క్యాంప్‌లను ఏర్పాటు చేసి ప్రయాణికులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నాం. ముఖ్యంగా ఎల్బీనగర్, ఉప్పల్, ఆరాంఘర్, కేపీహెచ్‌బీ, సంతోష్ నగర్, తదితర ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం షామియానాలు, కూర్చీలు, తాగునీరు, తదితర మౌలిక సదుపాయాలతో పాటు పబ్లిక్ అడ్రస్ సిస్టంను ఏర్పాటు చేయాలని క్షేత్రస్థాయి అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాం. ప్రతి రద్దీ ప్రాంతం వద్ద పర్యవేక్షణ అధికారులను నియమిస్తున్నాం. ప్రయాణికుల రద్దీని బట్టి వారు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంచుతారు. పోలీస్, రవాణా, మున్సిపల్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ.. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే లక్ష్యంగా సంస్థ అన్ని చర్యలు తీసుకుంటోంది.” అని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు.

## ఎడ్యుకేషన్, టెక్నాలజీ రంగాల్లో సహకారం

-మొదటిపేజీ తరువాయి

అక్కడి యూనివర్సిటీలు ఆపరేట్ చేసేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ సందర్భంగా తెలంగాణలో తీసుకురాబోతున్న కొత్త ఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్ట్‌ను కూడా బ్రిటీష్ హైకమిషనర్‌కు సీఎం రేవంత్ వివరించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లకు ట్రైనింగ్ అందించేందుకు బ్రిటిష్ హైకమిషనర్ సుముఖత వ్యక్తం చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో బ్రిటీష్ కంపెనీలు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి కోరారు. జీసీసీ, ఫార్మా, నాలెడ్జ్, అకాడమీ విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం కోరగా.. అందుకు బ్రిటీష్ హైకమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశానికి డిప్యూటీ హైకమిషనర్ హైదరాబాద్ గారెత్ విన్ ఓవెన్ ( %+ఖతీవ్ష్ట్ర ఔఎఅఅ ౯ాఙవఅ%), పొలిటికల్ ఎకానమి అడ్వైజర్ నళిని రఘురామన్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి హాజరయ్యారు.

## దమ్ముంటే జూబ్లీహిల్స్‌లో గెలిచి చూపించు..

-మొదటిపేజీ తరువాయి

క్రాస్ రోడ్డులో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ చేరికల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ వేదిక మీద నుంచి నాటి ప్రబుద్ధులను అడుగుతున్న.. ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంటే మీకు కడుపు మంట ఎందుకని ఆయన ప్రశ్నించారు. పెదోడికి ఇల్లు కట్టించి ఉంటే మీకు ఈ పరిస్థితి ఉండేది కాదని హితవు పలికారు.

**బీఆర్ఎస్‌కు మరోసారి ప్రజలు బుద్ధి చెప్తారు..**

బీఆర్ఎస్ నాయకులకు ప్రజలు రెండు పర్యాయాలు బుద్ధి చెప్పారని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రజలు బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. వారి సోదరి, బిడ్డ సమస్యను సీఎం రేవంత్ రెడ్డికి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మూడున్నర సంవత్సరాల తర్వాత జరిగే ఎన్నికల గురించి ట్విట్టర్ టిల్లు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ‘మీ పార్టీ శాసన సభ్యులు ఆరోగ్యం బాగాలేక చనిపోయారు. దానికి 15 రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వస్తుంది. మీకు ఉన్న పరిజ్ఞానం, విజన్ గురించి నేను మాట్లాడను.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలిచి చూపించు’ అని కేటీఆర్‌కు సవాల్ విసిరారు.

**నువ్వెంత బచ్చా గాడివి...**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేటీఆర్ మీద బచ్చా గాడిని పెట్టి గెలిపిస్తామని మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. మూడున్నర సంవత్సరాల తర్వాత కేటీఆర్ ఇండియాలో ఉంటారో.. బ్యాగ్ సర్దుకుని విదేశాలకు వెళ్తారో చూడాలని ఎద్దేవా చేశారు. జూబ్లిహిల్స్ ఎన్నిక తర్వాత మీ పార్టీ స్థానం ఏంటో చూడు నాయన ట్విట్టర్ టిల్లు కేటీఆర్ అంటూ.. విమర్శించారు. మీ దయ దాక్షిణ్యాలతో ఎవరు బి ఫామ్ తీసుకోలేదని పేర్కొన్నారు. మీ నాయన మూడు సార్లు వచ్చి ముక్కు నేలకు రాసిన ఏమి చేయలేక పోయారని, నువ్వెంత బచ్చా గాడివి అని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అంటే ఆషామాషీ పార్టీ కాదన్నారు. ఇచ్చిన మాట కోసం నిలబడి, నెరవేర్చే పార్టీ అని ధీమా వ్యక్తం చేశారు. ఈ పార్టీలో ఏ ఒక్కరు తప్పు చేయరని ఉద్ఘాటించారు. తల కిందులగా తపస్సు చేసిన పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్ని సీట్లు వచ్చాయో.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అవే సీట్లు వస్తాయని మంత్రి పొంగులేటి ధ్వజమెత్తారు.

**కేటీఆర్ కామెంట్స్..**

తంతే.. గారెలబుట్టలో పడినట్టు లక్కీలాటరీలో మంత్రి అయిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మళ్లీ పాలేరులో ఎలా గెలుస్తారో చూద్దామని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మంగళవారం తెలంగాణభవన్‌లో భద్రాచలం నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల భేటీలో పొంగులేటిపై కామెంట్స్ చేశారు. ఏడాది క్రితం పొంగులేటి ఇంటిపై జరిగిన ఈడీ దాడుల్లో దొరికిన డబ్బు గురించి కేంద్రంగానీ, ఆయనగానీ ఎందుకు మాట్లాడటంలేదని ప్రశ్నించారు. ‘పొంగులేటి బీజేపీతో కుమ్మక్కయ్యారా? బీజేపీతో కుమ్మక్కైన రేవంత్‌రెడ్డితో పొంగులేటి కలిసిపోయారా..?’ అని నిలదీశారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ మాటలకు ఇవాళ(గురువారం) మంత్రి పొంగులేటి బదులిచ్చారు.

## హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

ఇటీవల వర్షాల కారణంగా నాంపల్లిలో ఇద్దరు, సంతోష్‌నగర్‌లో ఒకరు నాలాలో కొట్టుకుపోవడం దురదృష్టకరం. ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేసి.. నగర ప్రాధాన్యతను గుర్తుంచుకొని, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవాలి. ఏ బస్తీకి వెళ్లినా వర్షపు నీరు, వరదలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అనేక ప్రాంతాల్లో డ్రైనేజీ సిస్టం దెబ్బతిని.. తాగునీటిలో కలిసిపోతోంది. అన్నీ రిస్టోర్ చేసి శుభ్రం చేయాలి. స్కూల్స్, కమ్యూనిటీ హాళ్లు, అంగన్వాడీ కేంద్రాలు, హాస్టల్స్ వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు పరిష్కరించుకోవాలి” అని కిషన్‌రెడ్డి అన్నారు.

## 30 రకాల్లో 11 వస్తువుల రేట్లలో భారీ తగ్గుదల


**హైదరాబాద్ :** దేశంలో వస్తు సేవల పన్ను (జీఎస్టీ) విధానంలో చేపట్టిన తాజా సంస్కరణల వల్ల సామాన్యులకు భారీ ఊరట లభించనుంది. వినియోగదారులు ఎక్కువగా కొనుగోలు చేసే 30 రకాల వస్తువుల్లో 11 వస్తువులపై పన్ను రేట్లు తగ్గనున్నాయి. దీనివల్ల పాలు, ప్రాసెస్ చేసిన ఆహారం వంటి నిత్యావసరాలతో పాటు వాహనాలు, బ్యూటీ సేవలు చౌకగా మారే అవకాశం ఉందని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ రేటింగ్స్ గురువారం విడుదల చేసిన ఒక నివేదికలో వెల్లడించింది. ఈ మార్పుల వల్ల ఒక సగటు వినియోగదారుడి నెలవారీ ఖర్చులో మూడో వంతుపై సానుకూల ప్రభావం పడుతుందని అంచనా. ఈ ప్రధాన వస్తువులపై ప్రస్తుతం సగటున 11 శాతంగా ఉన్న జీఎస్టీ కొత్త విధానంలో 9 శాతానికి తగ్గుతుందని క్రిసిల్ లెక్కగట్టింది. ముఖ్యంగా తక్కువ, మధ్య ఆదాయ వర్గాల వారికి ఈ తగ్గింపు ఎంతగానో మేలు చేస్తుందని నివేదిక పేర్కొంది. అనేక గృహోపకరణాలు, ఆహార పదార్థాలపై పన్ను 0 శాతం లేదా 5 శాతం శ్లాబులోకి రావడంతో వారి కొనుగోలు శక్తి పెరుగుతుందని తెలిపింది. ముఖ్యంగా కార్ల రంగంలో జీఎస్టీ రేట్లు గణనీయంగా తగ్గాయి. ఎంట్రీ లెవల్ చిన్న కార్లపై పన్ను 29 శాతం నుంచి ఏకంగా 18 శాతానికి తగ్గింది. దీనివల్ల ఈ కార్ల ధరలు సగటున 8 నుంచి 9 శాతం వరకు తగ్గే అవకాశం ఉంది. అదేవిధంగా, ప్రీమియం కార్లపై పన్ను 50 శాతం నుంచి 40 శాతానికి తగ్గగా, మధ్యశ్రేణి ఎస్‌యూవీల ధరలు 3.5 శాతం, ప్రీమియం ఎస్‌యూవీల ధరలు 6.7 శాతం మేర తగ్గుతాయని అంచనా వేసింది. అయితే, ఈ పన్ను తగ్గింపు ప్రయోజనాన్ని ఉత్పత్తిదారులు ఎంతవరకు వినియోగదారులకు బదిలీ చేస్తారన్న దానిపైనే ధరల తగ్గుదల ఆధారపడి ఉంటుందని క్రిసిల్ స్పష్టం చేసింది. ఈ ప్రభావం ఈ ఆర్థిక సంవత్సరంతో పాటు వచ్చే ఆర్థిక సంవత్సరంలోనూ కొనసాగవచ్చని పేర్కొంది. ఈ జీఎస్టీ హేతుబద్ధీకరణ ద్వారా సరళమైన పన్ను విధానం ఏర్పడటంతో పాటు, ధరలు తగ్గడం వల్ల వినియోగం పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# పవన్ కల్యాణ్ ఓజీ.. ట్రైలర్ రిలీజ్ ఎప్పుడంటే?

పవన్ కల్యాణ్ హీరోగా వస్తోన్న తాజా చిత్రం ఓజీ. ఈ మూవీకి సుజిత్ దర్శకత్వం వహించారు. ముంబై బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కించిన ఈ చిత్రం థియేటర్లలో సందడి చేసేందుకు రెడీ అయిపోయింది. ఈ నేపథ్యంలోనే మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు. తాజాగా ట్రైలర్ రిలీజ్ డేట్‌ను రివీల్ చేశారు. ఓజీ ట్రైలర్‌ను సెప్టెంబర్ 21న ఉదయం 10 గంటల 8 నిమిషాలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఓజీ పోస్టర్‌ను ట్విటర్‌లో పోస్ట్ చేశారు. కాగా 1980-90లో ముంబై బ్యాక్ డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో ఈ మూవీని తెరకెక్కించారు. ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా కనిపించనుంది. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలన్ పాత్రలో నటించారు. ఈ సినిమాను డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో డీవీవీ దానయ్య నిర్మించారు. ఈ చిత్రానికి ఎస్ఎస్ తమన్ సంగీతమందించారు.

**భారీగా టికెట్ ధరల పెంపు..**


పవన్ కళ్యాణ్ హీరోగా వస్తోన్న ఓజీ సినిమా టికెట్ ధరలను భారీగా పెంచేశారు. ఏపీలో ఏకంగా బెనిఫిట్ షో టికెట్ ధరలను రూ.1000 రూపాయలు వసూలు చేసుకునేందుకు అనుమతులిచ్చారు. అర్ధరాత్రి ఒంటిగంటకు బెనిఫిట్ షోలు ప్రదర్శించుకోవచ్చని ఆదేశాలు జారీ చేశారు. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో ఒక్కో టికెట్‌పై రూ.125 పెంచుకునేందుకు వెసులుబాటు కల్పించారు. మల్టీప్లెక్స్‌ల్లో ఒక్కో టికెట్‌పై రూ.150 పెంపునకు అనుమతులు జారీ చేశారు. సినిమా రిలీజైన రోజు నుంచి పది రోజుల పాటు ఈ టికెట్ ధరలను పెంచుకోవచ్చని ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. గతంలో లేని బెనిఫిట్ షోలకు ఇప్పుడు అనుమతులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. పవన్ కల్యాణ్ సినిమా కావడంతోనే బెనిఫిట్ షోలకు పర్మిషన్ ఇచ్చినట్లు తెలుస్తోంది.




# 'కల్కి 2' నుంచి తప్పుకున్న దీపికా పదుకొనే.. అధికారికంగా ప్రకటించిన చిత్రబృందం



టాలీవుడ్ నుంచి రాబోయే ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లలో కల్కి 2 ఒకటి. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం కల్కి సినిమాకు సీక్వెల్‌గా ఈ చిత్రం రాబోతుంది. ప్రభాస్ ఈ చిత్రంలో కథానాయకుడిగా నటించగా.. దీపికా పదుకొనే, దిశా పటాని కథానాయికలుగా నటించారు. కమల్ హాసన్ విలన్‌గా నటించగా.. అమితాబ్ బచ్చన్, దుల్కర్ సల్మాన్, శోభన తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. వైజయంతీ మూవీస్ బ్యానర్ ఈ సినిమాను నిర్మించింది. అయితే ఈ సినిమాకు పార్ట్ 2 త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక షాకింగ్ న్యూస్‌ను చిత్రబృందం వెల్లడించింది. ఈ ప్రాజెక్ట్ నుంచి బాలీవుడ్ నటి దీపికా పదుకొనే తప్పుకున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా వెల్లడించింది. కల్కి 2 సినిమాలో దీపికా పదుకొనే భాగం అవ్వట్లేదని అధికారికంగా ప్రకటిస్తున్నాం. చాలా విషయాల్లో పరిశీలించిన తర్వాత తమ పార్ట్‌నర్‌షిప్ నుంచి విడిపోవాలని నిర్ణయించుకున్నాం. పార్ట్1 సినిమా చేయడానికి చాలా దూరం ప్రయాణించినప్పటికీ మా మధ్య భాగస్వామ్యం కుదరలేదు. కల్కి వంటి సినిమాలకు నిబద్ధత చాలా అవసరం. ఆమె భవిష్యత్‌లో మరెన్నో సినిమాలు చేయాలని మేము శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అంటూ వైజయంతీ మూవీస్ రాసుకొచ్చింది.




# ఉపేంద్రకి బర్త్‌డే విషెస్ తెలిపిన 'ఆంధ్రా కింగ్ తాలూకా' టీమ్

యువ కథానాయకుడు రామ్ పోతినేని హీరోగా మహేశ్‌బాబు.పి దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఆంధ్రా కింగ్ తాలూకా' ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుంది. భాగ్యశ్రీ భోర్సే కథానాయికగా నటిస్తుంది. అయితే ఈ సినిమాలో కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ముఖ్యపాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. నేడు ఆయన బర్త్‌డే సందర్భంగా ఉపేంద్రకి బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. 'ఆంధ్రా కింగ్ తాలూకా' నుంచి కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రంలో ఉపేంద్ర తన నిజ జీవితానికి తగ్గట్టే సూపర్‌స్టార్‌గా, ఆంధ్ర కింగ్ సూర్యకుమార్ పాత్రలో నటిస్తున్నారు. ఆయన అభిమానిగా రామ్ పోతినేని కనిపించనున్నారు. రావు రమేశ్, మురళీశర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేశ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తుండగా.. వివేక్ %-% మెర్విన్ సంయుక్తంగా సంగీతం అందిస్తున్నారు.

# వెస్టిండీస్ క్రికెట్ జట్టుకు కొత్త కెప్టెన్.. ఐదుగురు అన్‌క్యాప్డ్ ప్లేయర్లకు చోటు

**స్పోర్ట్స్**

నేపాల్‌తో టీ20 సిరీస్‌కు వెస్టిండీస్ క్రికెట్ తమ జట్టును ప్రకటించింది. రెగ్యులర్ కెప్టెన్ షాయి హోప్‌నకు విశ్రాంతినిచ్చిన విండీస్ బోర్డు.. అతడి స్థానంలో బౌలింగ్ ఆల్‌రౌండర్ అకీల్ హొసేన్‌కు బాధ్యతలు అప్పగించింది. కాగా షార్జా వేదికగా వెస్టిండీస్ జట్టు నేపాల్‌తో మూడు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. సెప్టెంబరు 27, 28, 30 తేదీల్లో మ్యాచ్‌ల నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఈ నేపథ్యంలో విండీస్ బోర్డు గురువారం తమ జట్టును ప్రకటించింది.

**ఐదుగురు అన్‌క్యాప్డ్ ప్లేయర్లకు చోటు**

కెప్టెన్ షాయి హోప్‌తో పాటు పేసర్ అల్జారీ జోసెఫ్, బ్యాటర్ జాన్సన్ చార్లెస్ వంటి కీలక ప్లేయర్లకు కూడా సెలక్టర్లు రెస్ట్ ఇచ్చారు. అయితే, ఈ సిరీస్‌లో అకీల్ హొసేన్ సారథ్యంలో జేసన్ హోల్డర్, ఫాబియాన్ అలెన్, కైల్ మేయర్స్ వంటి వారు ప్రధాన భూమిక పోషించేందుకు సిద్ధమయ్యారు. ఇక ఏకంగా ఐదుగురు వెస్టిండీస్ ఆటగాళ్లు నేపాల్‌తో సిరీస్ సందర్భంగా అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టేందుకు సన్నద్ధంగా ఉన్నారు. బ్యాటర్ అకీమ్ ఆగస్టీ, ఆల్‌రౌండర్ నవీన్ బిడైసీ, స్పిన్నర్ జీషన్ మొతారా, పేసర్ రామోన్ సైమండ్స్, కీపర్ అమీర్ జాంగూ (టీ20 అరంగేట్రం)లకు తొలిసారి ఈ జట్టులో చోటు దక్కింది.




**నేపాల్‌తో టీ20 సిరీస్‌కు వెస్టిండీస్ జట్టు**

అకీల్ హొసేన్ (కెప్టెన్), ఫాబియాన్ అలెన్, జువెల్ ఆండ్రూ, అకీమ్ ఆగస్టీ, నవీన్ బిడైసీ, జెడియా బ్లేడ్, కేసీ కార్టీ, కరీమా గోరె, జేసన్ హోల్డర్, అమీర్ జాంగూ, కైల్ మేయర్స్, ఒబెడ్ మెకాయ్, జీషన్ మొతారా, రామోన్ సైమండ్స్, షమార్ స్ప్రింగర్. ఇదిలా ఉంటే.. ఈ సిరీస్ తర్వాత.. సీనియర్లతో కూడిన వెస్టిండీస్ క్రికెట్ జట్టు భారత పర్యటనకు వెళ్లనుంది. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2025-27లో భాగంగా టీమిండియాతో రెండు మ్యాచ్‌లు ఆడుతుంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే విండీస్ తమ జట్టు వివరాలను వెల్లడించింది.

**టీమిండియాతో టెస్టులకు విండీస్ జట్టు వివరాలు**

రోస్టన్ ఛేజ్ (కెప్టెన్), తేజ్ నారాయణ్ చందర్‌పాల్, బ్రెండన్ కింగ్, కెవ్‌లాన్ అండర్సన్, షై హోప్, జాన్ క్యాంప్‌బెల్, అతనాజ్, ఇమ్‌లాక్, గ్రీవ్స్, అండర్సన్ ఫిలిప్, అల్జారి జోసెఫ్, షామర్ జోసెఫ్, జేడెన్ సీల్స్, ఖారీ పైర్, జోమెల్ వారికాన్.

## మోటీ మాయాజాలం.. ఫైనల్లో గయానా అమెజాన్ వారియర్స్



ఇమ్రాన్ తాహిర్ నేతృత్వంలోని గయానా అమెజాన్ వారియర్స్ కరీబియన్ ప్రీమియర్ లీగ్ 2025 ఎడిషన్ ఫైనల్స్‌కు చేరింది. భారతకాలమానం ప్రకారం ఇవాళ (సెప్టెంబర్ 18) ఉదయం జరిగిన తొలి క్వాలిఫయర్‌లో ఆ జట్టు సెయింట్ లూసియా కింగ్స్‌పై 14 పరుగుల స్వల్ప తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన గయానా.. తబ్రేజ్ షంషి (4-0-33-3), డేవిడ్ వీస్ (3-0-14-2), అల్జరీ జోసఫ్ (3-0-34-2), తైమాల్ మిల్స్ (3.5-0-38-2), రోస్టన్ ఛేజ్ (2-0-15-1) ధాటికి 19.5 ఓవర్లలో 157 పరుగులకు ఆలౌటైంది. గయానా ఇన్నింగ్స్‌లో బెన్ మెక్‌డెర్మాట్ (34), షాయ్ హోప్ (32) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. ఆఖర్లో రొమారియో షెపర్డ్ (8 బంతుల్లో 21బీ 2 ఫోర్లు, సిక్స్), ప్రిటోరియస్ (8 బంతుల్లో 17బీ 2 ఫోర్లు, సిక్స్) మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో గయానా గౌరవప్రదమైన స్కోర్ చేయగలిగింది.

**మోటీ మాయాజాలం**

అనంతరం 158 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన లూసియా కింగ్స్.. గుడకేశ్ మోటీ మాయాజాలం (4-0-30-4) దెబ్బకు 19.1 ఓవర్లలో 143 పరుగులకే చాపచుట్టేసింది. ఇమ్రాన్ తాహిర్ (4-0-22-2), ప్రిటోరియస్ (4-0-24-2), రొమారియో షెపర్డ్ (4-0-36-1), హస్సన్ ఖాన్ (2.1-0-21-1) కూడా లూసియా కింగ్స్‌ను డ్యామేజ్ చేశారు. గయానా బౌలర్ల ధాటికి ఓ దశలో లూసియా కింగ్స్ ఇన్నింగ్స్ 100లోపే ముగుస్తుందని అనుకున్నారు. అయితే ఖారీ పియెర్ (29 బంతుల్లో 50బీ 3 ఫోర్లు, 5 సిక్సర్లు), తైమాల్ మిల్స్ (18 బంతుల్లో 30బీ 4 ఫోర్లు, సిక్స్) వీరోచితంగా పోరాడి గాయానా శిబిరంలో ఓటమి భయం పుట్టించారు. మోటీ పియెర్‌ను.. హస్సన్ ఖాన్ మిల్స్‌ను ఔట్ చేయడంతో లూసియా కింగ్స్ పోరాటం ముగిసింది. ఈ మ్యాచ్‌లో ఓడినా లూసియా కింగ్స్‌కు టైటిల్ రేసులో ఉండేందుకు మరో అవకాశం ఉంటుంది. సెప్టెంబర్ 20న జరిగే క్వాలిఫయర్-2లో ట్రిన్‌బాగో నైట్‌రైడర్స్‌తో తలపడుతుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు సెప్టెంబర్ 22న జరిగే ఫైనల్లో గయానాతో అమీతుమీ తేల్చుకుంటుంది.

## విజేత బార్బడోస్ రాయల్స్.. కీలకపాత్ర పోషించిన టీమిండియా ప్లేయర్

2025 మహిళల కరీబియన్ ప్రీమియర్ లీగ్ టైటిల్‌ను బార్బడోస్ రాయల్స్ ఎగరేసుకుపోయింది. నిన్న (సెప్టెంబర్ 17) జరిగిన ఫైనల్లో ఆ జట్టు గయానా అమెజాన్ వారియర్స్‌ను 3 వికెట్ల తేడాతో ఓడించి, వరుసగా మూడో టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన గయానా నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 136 పరుగులు మాత్రమే చేసింది. యామీ హంటర్ (29), కెప్టెన్ షెమెయిన్ క్యాంప్‌బెల్ (28 నాటౌట్), వాన్ నికెర్క్ (27 నాటౌట్) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. బార్బడోస్ బౌలర్లలో షమీలియా కాన్నెల్, అఫీ ఫ్లెచర్, ఆలియా అల్లెన్ తలో వికెట్ తీశారు. అనంతరం బరిలోకి దిగిన బార్బడోస్.. 19.4 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కోట్నీ వెబ్ (31), కైసియా నైట్ (31), చమారీ ఆటపట్టు (25) గెలుపుకు తమవంతు సహకారాన్ని అందించగా.. ఆఖర్లో టీమిండియా ఆల్‌రౌండర్ శ్రేయాంక పాటిల్ (6 బంతుల్లో 10 నాటౌట్‌బీ 2 ఫోర్లు), ఆలియా అల్లెన్ (9 బంతుల్లో 17 నాటౌట్‌బీ ఫోర్, సిక్స్) మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడి బార్బడోస్‌ను విజయతీరాలకు చేర్చారు. స్వల్ప స్కోర్‌ను కాపాడుకునేందుకు గయానా బౌలర్లు చాలా కష్టపడినప్పటికీ.. ఆఖర్లో ఆలియా, శ్రేయాంక వారి నుంచి మ్యాచ్‌ను లాగేసుకున్నారు. 18 బంతుల్లో 27 పరుగులు చేయాల్సిన తరుణంలో వరుసగా రెండు వికెట్లు కోల్పోగా.. శ్రేయాంక వరుసగా రెండు బౌండరీలు బాది బార్బడోస్ గెలుపును ఖరారు చేసింది. ఆతర్వాతి ఓవర్‌లో ఆలియా వరుసగా సిక్సర్, బౌండరీ బాది బార్బడోస్ గెలుపును లాంఛనం చేసింది. ఈ టోర్నీలో తొలిసారి బ్యాటింగ్‌కు దిగిన శ్రేయాంక, బంతితోనూ (2-0-15-0) పర్వాలేదనిపించింది. 21 ఏళ్ల శ్రేయాంక గత కొంతకాలంగా గాయాలతో సతమతమవుతూ భారత వరల్డ్‌కప్ జట్టులో చోటు దక్కించుకోలేకపోయింది.




PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.